# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం , జూన్ 23, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## చిన్నారిపై చిరుత దాడి

- తిరుమల నడకదారిలో మెడను నోటకరుచుకుని
- లాక్కెళ్లిన వైనం అందరూ అరుస్తూ వెంబడించడంతో వదిలేసిన చిరుతపులి
- బాలుడికి గాయాలు

**తిరుమల:** అలిపిరి-తిరుమల నడకదారిలోని ఏడోమైలు వద్ద గురువారం రాత్రి ఓ చిరుత బాలుడిని నోటకరుచుకుని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన దంపతులు తమ కుమారుడు కౌశిక్ (3)తో కలిసి కాలినడకన అలిపిరి నుంచి తిరుమలకు బయలుదేరారు. వీరు ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయానికి సమీపంలోని ఏడోమైలు వద్ద రాత్రి 9 గంటల సమయంలో నడిచివెళుతుండగా అకస్మాత్తుగా చిరుతపులి చిన్నారిపై దాడిచేసింది. అతడి మెడను నోటకరుచుకుని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లింది. వెంటనే స్పందించిన అక్కడి దుకాణదారుడు, తల్లిదండ్రులు, భద్రతా సిబ్బంది కేకలు పెడుతూ చిరుత వెనుక పరుగులు తీశారు. టార్చ్‌లు వేస్తూ, రాళ్లు విసరడంతో చిరుత అటవీ ప్రాంతంలోని పోలీస్‌పోస్టు వద్ద బాలుడిని వదిలిపెట్టి అడవిలోకి వెళ్లిపోయింది.





## కాంగ్రెస్‌లో చేరడమంటే బీఆర్ఎస్‌కు సహకరించినట్లే

బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పైనే కేసీఆర్ నమ్మకం ఎక్కువ

ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తారా?

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్

**కరీంనగర్:** కాంగ్రెస్ లో చేరడమంటే బీఆర్ఎస్ కు సహకరించినట్లేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు బీఆర్ఎస్ నాయకల కంటే కాంగ్రెస్ పైనే ఎక్కువ నమ్మకం ఉందన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీని నడిపిస్తోందే కేసీఆర్ అని, 30 స్థానాల్లో ఆ పార్టీకి డబ్బులు పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ వెళ్లేది

- మిగతా 2వ పేజీలో

టీఎస్ పాలిటిక్స్..

# అధికారుల బదిలీలు కోరుతున్న నాయకులు!



- అనుకూల అధికారుల కోసం పైరవీలు
- షెడ్యూల్ రాక ముందే బదిలీలు చేయాలని విజ్ఞప్తులు
- అన్ని విధాలుగా సహకరిస్తారనే ఆశ
- అధికారులు కూడా బదిలీల కోసం యత్నాలు

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. అధికార పార్టీ నేతలు తమ నియోజకవర్గాల్లో అనుకూల అధికారులు ఉండేలా ప్రయత్నాలు మొదలు పెట్టారా? తమకు అన్ని విధాలుగా సహకరించే ఆఫీసర్ల కోసం పై స్థాయిలో పైరవీలు సాగిస్తున్నారా? అధికారులు కూడా తమకు నచ్చిన నేతల వద్ద పనిచేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. తమకు అనుకూలురు ఉంటే ఎన్నికల సమయంలో అన్ని రకాలుగా బాగుంటుందనే ఆలోచనతో నేతలు కదులుతున్నట్లు సమాచారం. - హైదరాబాద్

### కీలకంగా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం

ఎన్నికల సమయంలో కీలకంగా వ్యవహరించే యంత్రాంగంలో రెవెన్యూ, పోలీస్ శాఖలు ముందు వరుసలో ఉంటాయనేది నిస్సందేహం. ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణ, నిఘా, నియంత్రణ వంటి వాటిపై ఈ రెండు శాఖలకే అధికారం ఉంటుంది. మండల స్థాయిలో ఎమ్మార్వో మొదలు కలెక్టర్ వరకు.. ఎస్సై మొదలు ఎస్పీ వరకు.. జిల్లాల్లో ఎన్నికల విధుల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు తమకు నచ్చిన తమ మాట వినే అధికారులను తమ నియోజక వర్గ పరిధిలో విధులు నిర్వర్తించేలా.. అందుకోసం అవసరమైతే బదిలీల ప్రక్రియ చేపట్టేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

### షెడ్యూల్ విడుదల చేయకుముందే

తమకు అనుకూలమైన అధికారులను తెప్పించుకునేందుకు యత్నిస్తున్న నేతలు ఆ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయకముందే పూర్తి చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికల నిబంధనల ప్రకారం.. ఎలక్షన్ షెడ్యూల్ విడుదల అయ్యాక అధికారుల బదిలీలు, మార్పులు

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్‌లో పొంగులేటి చేరిక ఖరారు

- ఖమ్మంలో జరిగే భట్టి పాదయాత్ర
- ముగింపు సభలో చేరనున్న ఖమ్మం మాజీ ఎంపీ
- కేతేపల్లి శిబిరంలో భట్టితో 45 నిమిషాల పాటు చర్చలు
- మీడియా సమావేశంలో చేరికను పరోక్షంగా ధ్రువీకరించిన పొంగులేటి
- పొంగులేటిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నానన్న భట్టి

2లో

## ఈటల, రాజ్‌గోపాల్‌రెడ్డికి ఢిల్లీ పిలుపు

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ అగ్రనేతలు అమిత్‌షా, జేపీ నడ్డాలను కలవాల్సిందిగా పార్టీ అధిష్టానం సూచించినట్లు సమాచారం.



2లో

## బండి సంజయ్.. కేఏ పాల్ లాగే మాట్లాడుతున్నారు..

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్‌పై కామెంట్స్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ మానసిక పరిస్థితిని అర్థం చేసుకోగలనని, ఎడవలేక, పట్టిన చెమట తుడుచుకోలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. బండి సంజయ్.. కేఏ పాల్‌లాగే మాట్లాడుతున్నారని, ఆయనపై సానుభూతి వ్యక్త పరచడం తప్ప సంజయ్ మాటలను సీరియస్‌గా తీసుకోలేమని రేవంత్ అన్నారు. దశాబ్ది దగా నిరసనలు

- మిగతా 2వ పేజీలో

## సీట్ల బ్లాకింగ్‌లో వందల కోట్ల లావాదేవీలు

ఈడీ సోదాల్లో వెలుగులోకి మెడికల్ కాలేజీల సీట్ల దందా



- ఒక్కో పీజీ సీటు రూ. కోటి నుంచి రూ. 2.5 కోట్లకు విక్రయం
- మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో రూ. 1.4 కోట్ల నగదు సీజ్
- ఆ కాలేజీ బ్యాంకు ఖాతాలోని మరో రూ. 2.89 కోట్ల నగదు ఫ్రీజ్
- మొత్తం 16 చోట్ల సోదాల్లో కీలక ఆధారాలు సేకరించిన ఈడీ అధికారులు

2లో

## విచారించాలి.. ఏపీకి రండి

రామోజీరావు, శైలజాకిరణ్‌లకు సీఐడీ నోటీసులు

జూలై 5న గుంటూరులో విచారణకు హాజరు కావాలని ఆదేశం



**అమరావతి:** మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఆర్థిక అక్రమాల కేసు దర్యాప్తులో సీఐడీ మరో కీలక ముందడుగు వేసింది. ఈ కేసులో ఏ-1గా ఉన్న మార్గదర్శి చిట్‌ఫండ్స్ చైర్మన్ చెరుకూరి రామోజీ రావు, ఏ-2గా ఉన్న శైలజా కిరణ్‌ను ఆంధ్రప్రదేశ్‌లో విచారించాలని దర్యాప్తు సంస్థ నిర్ణయించింది. ఈమేరకు జూలై 5వతేదీన ఉదయం 10.30

- మిగతా 2వ పేజీలో



## మరో నాలుగు అడుగులు

- ఏపీలో మరో రూ.1,425 కోట్ల పెట్టుబడులు సాకారం
- 3 చోట్ల నిర్మాణ పనులు, మరో చోట విస్తరించిన యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన జగన్

**అమరావతి:** విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల మేరకు మూడు జిల్లాల్లో రూ.1,425 కోట్ల విలు వైన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చడంపై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి మూడు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్ మరో ప్రాజెక్టులో ఉత్పత్తిని వర్చువల్‌గా ప్రారంభించారు. క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ, సీసీఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమల శిలాఫలకాలను

- మిగతా 2వ పేజీలో





# మీ వెలుగులో ముందుకు

## అమరజ్యోతి ఆవిష్కరణలో ముఖ్యమంత్రి కేసీఆర్

- హుస్సేన్‌సాగర్ తీరాన 'అమర జ్యోతి'ని ఆవిష్కరించిన సీఎం
- రక్తం చుక్క కారకుండా తెలంగాణ తెచ్చుకోవాలనుకున్నాం
- నాటి విలీనంలో కుట్ర కోణాల వల్లే తెలంగాణలో బలిదానాలు
- పిడికెడు మందితో మలిదశ ఉద్యమాన్ని మొదలుపెట్టాం
- విద్యార్థులను ఉద్యమంలోకి తీసుకురావద్దని భావించాం
- రాజీనామా అస్త్రాలతో, హింసకు తావు లేకుండా పోరాడాం
- తెలంగాణలోని సమైక్యవాదుల తొత్తులు నాపై దాడి చేశారు
- ఎన్నో అవమానాలు, అవహేళనలను ఎదుర్కొన్నాం
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం
- ఆ స్ఫూర్తితో తెలంగాణను ముందుకు తీసుకెళ్తామన్న సీఎం

2లో

### ఇక్కడ నివాళి అర్పించాకే..

రక్తపు చుక్క కారకుండా తెలంగాణ సాధించుకోవాలని అనుకున్నా.. నా ఆమరణ దీక్ష సందర్భంగా చోటు చేసుకున్న విచిత్ర మలుపులో విద్యార్థుల బలిదానాలు కలచివేశాయి. కేంద్రం కళ్లు తెరిచి తెలంగాణ ఇస్తుందనే భావనతో ప్రాణత్యాగం చేసిన వారికి వెలకట్టలేం. అంతటి త్యాగాలు చిరస్థాయిగా నిలిచేలా, అమరుల పేర్లు అందరి మదిలో నిలిచేలా 'అమర జ్యోతి'ని నిర్మించాం. ఇకపై ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు అమరుల జ్యోతి వద్ద నివాళులు అర్పించాకే ఇతర కార్యక్రమాలు జరిగేలా ఆచారాన్ని పెట్టుకుంటాం.

- సీఎం కేసీఆర్



## పటాన్‌చెరు-హయత్‌నగర్ మెట్రో రైలు విస్తరణ

- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే మంజూరు చేస్తాం: సీఎం
- సంగారెడ్డి జిల్లా కొల్లూరులో డబుల్ బెడ్రూమ్ టౌన్‌షిప్ ప్రారంభం
- లబ్ధిదారులకు తాళాలు అందజేత
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి భూమిపూజ

2లో



## ప్రపంచదేశాలకు తెలంగాణ ఉత్పత్తులు

మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్

2లో

## ఈటల, రాజగోపాల్‌రెడ్డిలకు
# ఢిల్లీ పిలుపు

రాష్ట్ర బీజేపీలో అసంతృప్తితో ఉన్నట్టుగా భావిస్తున్న నాయకులను బుజ్జగించే చర్యలకు పార్టీ అధిష్ఠానం సిద్ధమైంది. అందులో భాగంగా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ అగ్రనేతలు అమిత్‌షా, జేపీ నడ్డాలను కలవాల్సిందిగా పార్టీ అధిష్ఠానం సూచించినట్లు సమాచారం. కాగా శనివారం నాడే వారిద్దరూ అమిత్‌షా, నడ్డాలతో సమావేశం అవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీ తర్వాత ఇతర ముఖ్య నేతలను కూడా ఢిల్లీకి పిలిపించి లేదా ఫోన్ ద్వారానైనా చర్చలు జరుపుతారని తెలిసింది. అసంతృప్తి, ఇతర అంశాలపై వివరాలు కోరడంతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపైనా అభిప్రాయాలు తీసుకుంటారని చెబుతున్నారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ పదవి చేపట్టేందుకు కూడా ఈటల సుముఖత వ్యక్తం చేయకపోవడం తో మరో సారి ఆయనకు వివిధ విషయా లపై స్పష్టతనివ్వొచ్చునని తెలుస్తోంది. అలాగే రాజ్‌గోపాల్‌రెడ్డిలో అసంతృప్తిని దూరం చేసేలా చర్యలు తీసుకునే అవకాశం ఉం దని చెబుతున్నారు.

# అధికారుల బదిలీలు కోరుతున్న నాయకులు!

(మొదటి పేజీ తరువాయి)

చేర్పులు చేయకూడదు. మరోవైపు రాష్ట్రంలో సెప్టెంబర్ నెలలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఢిల్లీ నుంచి ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు కూడా తాజాగా హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించి.. కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎలక్షన్ షెడ్యూల్‌లోపే బదిలీలు జరిగి.. తమకు అనుకూలమైన అధికారులను నియమించుకునే యత్నాలను నేతలు సాగిస్తున్నట్లు సమాచారం. 'వాస్తవానికి ఇలాంటి పరిస్థితిని ఏపీలో ఇప్పటికే చూశాం. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కీలక హోదాల్లో పలువురు అధికారులను ప్రభుత్వం బదిలీల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. తెలంగాణ నేతలు కూడా తమ నియోజకవర్గాల్లో అనుకూల అధికారుల పోస్టింగ్‌ల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది' అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**అనుకూలంగా ఉంటే.. అంతా మంచే**

అధికార పార్టీ నేతలు.. అధికారుల బదిలీలకు ప్రయత్నాలు చేయడానికి కారణం.. ఎన్నికల సమయంలో తమకు అంతా మంచే జరుగుతుందనే భరోసానే. ఎన్నికల ప్రచారం, తెర వెనుక మంతనాలు, ప్రలోభాలు, తాయిలాలు ఇవ్వడం.. ఎన్నికల నియమావళిని పాటించడం వంటి పలు విషయాల్లో చూసీ చూడకుండా వెళతారని.. ఫలితంగా ఎన్నికల్లో లబ్ధి పొందొచ్చనే ఆలోచనతో అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎమ్మెల్యేల పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తూ.. వారినే ప్రత్యక్షంగా ప్రజలు ప్రశిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే.. తమకు అనుకూల అధికారలు ఉంటే ఇలాంటి నిరసనలకు నయానో, భయానో ఫుల్‌స్టాప్ పెట్టే అవకాశం ఉంటుందని కూడా భావిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల ప్రభావం ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల నేతల నుంచి ఇలాంటి ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**అధికారులదీ అదే దారి**

ఇదిలా ఉంటే.. అధికారులు కూడా.. బదిలీల కోసం పైరవీలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఎస్పై స్థాయి అధికారులు సైతం మంత్రుల సిఫార్సుల లేఖలతో బదిలీల కోసం యత్నిస్తున్నట్లు సమాచారం. వీరు కూడా ఎన్నికల సమయంలో తమ అనుకూల నేతల దగ్గర పనిచేస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగొచ్చనే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా తమకు కూడా లాభదాయకంగా ఉంటుందనే అభిప్రాయం కూడా వారిలో కనిపిస్తుంది. దీంతో.. ఐజీ, డీఐజీ స్థాయి అధికారులపై తమ బదిలీలకు సంబంధించి సిఫార్సులు చేయిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఊతమిస్తున్న కేటీఆర్ మాటలు**

అధికారులు.. ముఖ్యంగా పోలీస్ శాఖలోని అధికారులు ఎమ్మెల్యేలు, ఇతర నేతలకు అండగా ఉంటారనే అభిప్రాయాలకు తాజాగా కేటీఆర్ వ్యాఖ్యలు కూడా నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇటీవల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... కొందరు నేతలు, ఎమ్మెల్యేలు పోలీసులతో తమ పనులు చేయించుకుంటారని బహిరంగంగా వ్యాఖ్యానించారు. దీంతో అధికారులు.. పాలక నేతలకు కొమ్ము కాస్తారనే అభిప్రాయానికి కేటీఆర్ వ్యాఖ్యలు బలం చేకూర్చినట్లయింది.

**ఉన్నత స్థానాల్లో గతంలో ఇదే తీరు**

వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకంటే రాష్ట్ర స్థాయి అధికారుల విషయంలో సైతం.. పాలక పార్టీ తమకు అనుకూలమైన వారి కోసం అన్వేషణ సాగిస్తుందనేది తెలిసిందే. సోమేశ్ కుమార్‌ను సుదీర్ఘ కాలంగా సీఎస్‌గా కొనసాగించడం, మహేందర్ రెడ్డిని డీజీపీగా కొనసాగించడం ఘటనలను ఇందుకు నిదర్శనగా ఉదహరిస్తున్నారు. ఈ క్రమంలో తమ అధినేత పంథానే తాము అనుసరిస్తూ.. అధికార పార్టీ నేతలు అనుకూల అధికారుల కోసం యత్నాలు సాగిస్తున్నట్లు స్పష్టమవుతోంది. అంతేకాకుండా.. ఈసారి హోరాహోరీగా పోరు సాగుతుందనే అంచనాలు, సర్వేల నేపథ్యంలో ఏ ఒక్క అవకాశాన్ని జార విడుచుకోవద్దనే ఉద్దేశంతో ఉన్న నేతలు.. మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అధికారుల మద్దతు కోసం యత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

**మూడేళ్లు పూర్తయితే బదిలీ తప్పనిసరి**

మరోవైపు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం మూడేళ్లు పూర్తి చేసుకున్న అధికారులను తప్పనిసరిగా బదిలీ చేయాలి. దీంతో ప్రభుత్వ వర్గాలు ఈ ప్రక్రియను ప్రారంభించాయి. జూలై 31లోపు ఇది పూర్తి కానుంది. ఇదే ఛాన్స్‌గా అధికార పార్టీ నేతలు అన్ని శాఖల్లో, ఎన్నికల్ల విధుల్లో కీలకంగా ఉండే అన్ని శాఖలో తమకు అనుకూలమైన అధికారుల కోసం.. పైరవీలు ముమ్మరం చేసినట్లు.. ఇందుకోసం హైదరబాద్‌లో మకాం వేసినట్లు సమాచారం.

# మరో నాలుగు అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

జగన్ వర్చువల్‌గా ఆవిష్కరించి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఏలూరు జిల్లా చింతలపూడిలో ఏర్పాటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ విస్తరించిన యూనిట్‌లో వాణిజ్య కార్యకలా పాలను సీఎం ప్రారంభించారు. ఈ రోజు 3 జిల్లాల్లో 4 యూని ట్లకు సంబంధించి గొప్ప కార్యక్రమం జరుగుతోందని, వాటివల్ల 2,400 మందికి ఉపాధి లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. శంకు స్థాపన చేసిన 3 ప్లాంట్లు త్వరలో నిర్మా ణాలు పూర్తి చేసుకుని అందుబాటులోకి వస్తాయన్నారు. 'ఏ సహకారం కావాలన్నా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఒక్క ఫోన్ కాల్ దూరంలో మీకు అందుబాటులో ఉంటామన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి' అని పారిశ్రామికవేత్తలకు సూచించారు.

# విచారించాలి.. ఏపీకి రండి

(మొదటి పేజీ తరువాయి)

గంటలకు గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యా లయంలో విచారణకు హాజరు కావాలని పేర్కొంటూ వారికి నోటీసులు జారీ చేసింది. రామోజీ రావు, శైలజా కిరణ్‌తోపాటు గుంటూరు మార్గ దర్శి చిట్‌ఫండ్స్ బ్రాంచ్ మేనేజర్ (ఫోర్‌మేన్) శివరామకృష్ణకు ఈ మేరకు సీఐడీ నోటీసులు జారీ చేయడం ప్రాధా న్యత సంతరించుకుంది. కేంద్ర చిట్‌ఫం డ్స్ చట్టం, ఆర్బీఐ నిబంధనలను ఉల్లం ఘిస్తూ మార్గ దర్శి చిట్‌ఫండ్స్ యథేచ్ఛ గా అక్రమాలకు పాల్పడుతు న్నట్లు స్టాం పులు-రిజిస్ట్రేషన్ల శాఖ, సీఐడీ సోదాల్లో ఆధారాలతో సహా బహిర్గత మైంది. దీంతో సీఐడీ అధికారులు రామోజీరావు, శైలజా కిరణ్‌లతోపాటు మార్గదర్శి చిట్‌ఫండ్స్ మేనేజర్లపై కేసు నమోదు చేసి ఏడు ఎఫ్ఐఆర్‌లు రిజిస్టర్ చేసిన విషయం విదితమే. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటికే రామోజీ రావును ఒకసారి విచారించగా శైలజా కిరణ్‌ను రెండుసార్లు హైదరాబాద్‌లోని వారి నివా సంలో సీఐడీ అధికారులు ప్రశ్నిం చారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు వారిద్దరినీ గుం టూ రులో విచారించాలని సీఐడీ నిర్ణయించింది.

# కాంగ్రెస్‌లో చేరడమంటే బీఆర్ఎస్‌కు సహకరించినట్లే

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ లోకేనని చెప్పారు. కేసీఆర్ ను ఓడించాలి... ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నాయకులంతా ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. లిక్కర్ నిందితులు తప్పించుకునే వీల్లేకుండా పకడ్బందీగా ఆధారాలు సేకరించే పనిలో సీబీఐ, ఈడీ నిమగ్నమై ఉందన్నారు. 9 ఏళ్లుగా ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఏనాడూ అమరవీరుల కుటుంబాల ముఖం చూడని కేసీఆర్.. ఇయాళ పిలిచి సన్మానం చేయడం.. శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం వెనుక పెద్ద జిమ్మిక్కు అని అన్నారు. "మహా జనసంపర్క్ అభియాన్"లో భాగంగా బండి సంజయ్ గురువారం కరీంనగర్ లోని చైతన్యపురి, జ్యోతినగర్ కాలనీల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పేరుపేరునా పలకరిస్తూ నరేంద్రమోదీ గారి ప్రభుత్వం గత 9 ఏళ్లలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. స్టిక్కర్లను స్వయంగా అంటించారు.

# కాంగ్రెస్‌లో పొంగులేటి చేరిక ఖరారు

**నల్లగొండ:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖరారైంది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభలోనే ఆయన పార్టీ కండువా కప్పుకునే అవకాశం ఉంది. సభ జరిగే తేదీ రెండు మూడు రోజుల్లో తేలనుంది. పాదయాత్రలో వడదెబ్బతో అస్వస్థతకు గురైన భట్టి.. నల్లగొండ జిల్లా కేతేపల్లి వద్ద శిబిరంలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అక్కడికి వచ్చిన పొంగులేటి.. భట్టిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు 45 నిమిషాల పాటు ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. సభకు సంబంధించిన అంశాలు, సమీకరణ, ఇతర ఏర్పాట్లపైనే ఇద్దరు చర్చించినట్లు తెలిసింది. కాగా ఆ తర్వాత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పొంగులేటి తన చేరికను పరోక్షంగా ధ్రువీకరించారు.

**కేసీఆర్ ఓటమే లక్ష్యం: పొంగులేటి**

మాయ, మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్‌ను ఇంటికి పంపేందుకు నాలుగు మెట్లు దిగైనా కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని పొంగులేటి చెప్పారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదని విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలు, హామీలు అమలు చేయకుండా దగా చేసిన కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు క్షమించరన్నారు. తెలంగాణ ప్రజల కలలు నెరవేరాలంటే ఎవరితో సాధ్యమో అందరికీ తెలు సునని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్‌తోనే నెరవేరుతాయని, వంద శాతం కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌తో సీట్ల ఒప్పందమేమీ లేదని, కేసీఆర్ ఓటమే లక్ష్యంగా ఐక్యతతో పనిచేస్తామన్నారు. బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను తెలుసుకుని.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎండలో ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా భట్టి పాదయాత్ర చేస్తున్నారన్నారు. వంద రోజుల్లో 1,150 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన భట్టికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ.. కాంగ్రెస్ పార్టీలోకి ఎవరిని తీసుకోవాలో, ఎవరిని తీసుకోవద్దో చెప్పే వ్యక్తిని తాను కాదని పొంగులేటి చెప్పారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరిక విషయం కూడా పార్టీ అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. కేసీఆర్ ఓటమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

# బండి సంజయ్.. కేఏ పాల్ లాగే మాట్లాడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

తెలువుతున్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని, పోలీసులతో సీఎం కేసీఆర్ రాజ్యాన్ని నడపాలనుకుం టున్నారని రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. హజ్ యాత్రికులను పంపడానికి వెళుతున్న షబ్బీర్ అలీని గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమన్నారు. అమరుల బలిదానాలను కేసీఆర్ అవమానిస్తున్నారని అన్నారు. ఇంత ఖర్చు చేసి కట్టిన స్మారకంలో కేవలం అమరవీరులకు జోహార్లు అని రాసి సరిపెట్టారని, శిలాఫలకంపై అమరుల పేర్లు పెట్టనప్పుడు రాష్ట్రంలో శిలాఫలకాలపై సీఎం కేసీఆర్ పెరు ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు. రూ. 63 కోట్లతో మొదలైన అమరుల స్మారకం అంచనా 179 కోట్ల 5లక్షలకు చేరిందని రేవంత్ అన్నారు. దీనిపై నిలదీయాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఉందన్నారు. అమరుల స్మారకం అంటే తెలంగాణ అమరుల చరిత్ర కళ్లముందు మెదిలేలా ఉండాలని, ఒక శ్రీకాంతాచారి, ఇషాన్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య... వందలాది మంది అమరులు గుర్తొచ్చేలా ఉండాలన్నారు. పవిత్రమైన అమరుల స్మారకాన్ని ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇచ్చి అపవిత్రం చేశారని విమర్శించారు. అమరుల స్మారక నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని, ఎలివేషన్‌లో ఉపయోగించింది స్టెయిన్ లెస్ స్టీల్.. 4ఎంఎం పలుచని స్టెయిన్ లెస్ స్టీల్ వాడారన్నారు. అమరుల స్మారకంలో వాడిన స్టెయిన్ లెస్ స్టీల్ 8ఎంఎం అంచనా వేసి 4ఎంఎం వాడారని, ఈ మొత్తం అవినీతికి కారణం కేటీఆర్, ఆయన స్నేహితుడు శ్రీధర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 1569 మంది అమరుల పేర్లు శిలాశాసనంలో పొందుపరుస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేసిన అమరుల కుటుంబాలను గుర్తించి రూ.25 వేలు నెలకు పెన్షన్ అందిస్తామని స్పష్టం చేశారు. డిసెంబర్ 9న 1569 మంది కుటుంబాలను పిలిచి సోనియా గాంధీ కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనాలు చేయిస్తామని, సమరయోధులుగా వారికి గుర్తింపు అందిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సీట్ల బ్లాకింగ్‌లో వందల కోట్ల లావాదేవీలు

**హైదరాబాద్:** రాష్ట్రంలోని వివిధ ప్రైవేటు మెడికల్ కాలేజీలు రూ. లక్షల విలువ చేసే పీజీ సీట్లను రూ. కోట్లకు అమ్ముకున్నట్లు... ఈ కళాశాలల్లో రూ.వందల కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గుర్తించింది. ముఖ్యంగా మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో భారీ మొత్తంలో నగదును సీజ్ చేసినట్లు ఈడీ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం నాటి సోదాల సందర్భంగా మల్లారెడ్డి మెడికల్ కాలేజీ కార్యాలయాల నుంచి రూ. 1.4 కోట్ల నగదును స్వా ధీనం చేసుకున్నామని... ఆ కాలేజీ బ్యాంకు ఖాతాలో మరో రూ. 2.89 కోట్ల నగదును స్తంభింపజేశామని వివరించింది. రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో బుధవారం జరిపిన సోదాల్లో పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు, ఇతర రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించిన ఈడీ... మల్లారెడ్డి మెడికల్ కాలేజీ నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు మాత్రమే ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. కాళోజీ యూనివర్సిటీ అధికారులు గతేడాది చేసిన ఫిర్యాదు మేరకు మెడికల్ సీట్ల బ్లాకింగ్ దందాపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మట్టెవాడ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో మనీలాండరింగ్ చట్టాల కింద కేసు నమోదు చేసిన ఈడీ అధికారులు సీట్ల బ్లాకింగ్ దందాపై ఆరా తీశారు. పూర్తిస్థాయిలో ప్రాథమిక ఆధారాలు సేకరించి బుధవారం హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, రంగారెడ్డి, సంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ తదితర 16 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు జరిపిన ఈ సోదాల్లో కీలక ఆధారాలు సేకరించారు. మెరిట్ విద్యార్థులతో కుమ్మక్కై పీజీ మెడికల్ సీట్ల బ్లాకింగ్ దందాలో దండుకున్న డబ్బులో కొంత మొత్తాన్ని సీట్లు బ్లాక్ చేసేందుకు అంగీకరించిన విద్యార్థులకు సదరు కాలేజీలు చెల్లిస్తున్నట్లు ఈడీ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. ఆరోగ్య వర్సిటీల కౌన్సెలింగ్‌లు పూర్తయ్యాక కూడా మిగిలే సీట్లను ప్రైవేటు కాలేజీలు సొంతంగా భర్తీ చేసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ వెసులుబాటును అనుకూలంగా మార్చుకొని కొన్ని ప్రైవేటు మెడికల్ కాలేజీలు సీట్ల బ్లాకింగ్ దందాకు తెరతీశాయి. పీజీ నీట్ పరీక్షలో మెరిట్ ఆధారంగా ముందుగానే ఓ కళాశాలలో కన్వీనర్ కోటాలో పీజీ సీటు పొందిన విద్యార్థులతో మరో కళాశాలలోనూ కౌన్సెలింగ్ పూర్తయ్యే వరకు సీటు బ్లాక్ చేయిస్తున్నారు. ఇలా చివరకు మిగిలిపోయిన సీట్లలో ఒక్కో సీటును రూ. కోటి నుంచి రూ. 2.5 కోట్లకు విక్రయిస్తున్నట్లు ఈడీ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు. కౌన్సెలింగ్‌లో సీట్లు తీసుకోని విద్యార్థులు చివరకు యూనివర్సిటీకి చెల్లించాల్సిన అపరాధ రుసుమును సైతం వారి తరపున కాలేజీల యాజమాన్యాలే చెల్లిస్తున్నాయి.








# మీ వెలుగులో ముందుకు

**హైదరాబాద్:** సుదీర్ఘంగా సాగిన తెలంగాణ ఉద్యమ ప్రస్థానం చిరస్థాయిగా నిలిచిపోయేలా, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల పేర్లు ఎల్లకాలం అందరి మదిలో నిలిచేలా 'తెలంగాణ అమ రుల స్మారకం'ను తీర్చిదిద్దుతామని ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమ రుల ఫొటోలతో గ్యాలరీని ఏర్పాటు చేస్తా మని, ఉద్యమ ప్రస్థాన చరిత్రను సమగ్రంగా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం హుస్సేన్‌సాగర్ తీరాన నిర్మించిన 'అమరజ్యోతి'ని సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన ఉద్యమ ప్రస్థానాన్ని, తాను ఎదుర్కొన్న అవమానాలు, అవహేళనలను ప్రస్తావించారు. కార్యక్రమంలో కేసీఆర్ ప్రసం గం ఆయన మాటల్లోనే.. "తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా దీపాలు చేతబూని అద్భుత రీతిలో అమరులకు నివాళి అర్పించాం. ఈ సందర్భంలో సంతోషం ఒకపాలు, విషాదం మిగతా రెండు పాళ్లుగా ఉంది. రక్తపు చుక్క కారకుండా తెలంగాణ సాధించుకోవాలని అనుకున్నా.. నా ఆమరణ దీక్ష సందర్భంగా చోటు చేసుకున్న విచిత్ర మలుపులో విద్యా ర్థుల బలిదానాలు కలచివేశాయి. కేంద్రం కళ్లు తెరిచి తెలంగాణ ఇస్తుందనే భావనతో ప్రాణత్యాగం చేసిన వారికి వెలకట్టలేం. అందిన సమాచా రం మేరకు ఆరేడు వందల మంది కుటుం బాలకు ఉద్యోగాలు, ఒక్కో ఇం టికి రూ.10లక్షలు, కొందరికి ఇళ్లు ఇచ్చాం. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి మనం ఉదారంగా సాయం చేసుకోవచ్చు.

**కుట్రకోణాలతోనే అనేక బలిదానాలు**

హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రలో విలీనం చేసే సమయంలో అనేక కుట్ర కోణాలు దాగి ఉండటంతో అనేక మంది బలయ్యారు. రాష్ట్రం ఏర్పడిన ఎనిమిది, తొమ్మిదేళ్లలో 1965, 66 సమయంలో ఖమ్మం జిల్లాలో మొదలైన పొలికేక 1967 నాటికి యూని వర్సిటీకి చేరింది. కేసులు, వేధింపులు, ఉద్యోగుల నుంచి తొలగింపు వంటివి జరిగినా.. 58 ఏండ్ల పాటు సమైక్య రాష్ట్రం లోనూ తమ అస్తిత్వం కోల్పోకుండా టీఎన్జీఓ లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ ఉద్యమాన్ని కొనసాగించారు. జీవితాంతం తెలంగాణవాదిగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్‌రావు వం టివారు ఉద్యమ సోయిని బతికించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. కొన్ని లెఫ్ట్ పార్టీలు తెలంగాణ మహాసభ, తెలంగాణ జనసభ వంటి పేర్లతో వారి పంథాలో ఉద్యమానికి జీవం పోశాయి.

**పిడికెడు మందితో మొదలైన మలిదశ..**

తెలంగాణ మలిదశ ఉద్యమ ప్రారంభంలో మధుసూదనాచారి, వి.ప్రకాశ్ వంటి పిడికెడు మందితో కలసి ఆరేడు నెలలు, ఐదారు వేల గంటలు మేధోమథనం చేసి ఒక వ్యూహం రచించుకుని బయలుదేరాం. భావోద్వేగాలతో ఉండే విద్యార్థులతోపాటు ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఉద్యమాన్ని మొదలు పెట్టాం. తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రజలకు వివరించే క్రమంలో హింసాత్మక ఆందోళన మార్గాన్ని అనేక మంది సూచించినా.. గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో అహింసా పద్ధతిలో ముందుకు సాగాం. రాజీనామాలను అస్త్రాలుగా మార్చి హింస రాకుండా చూశాం. కానీ నా మీద సమైక్యవాదులు, తెలంగాణలో ఉండే వారి తొత్తులు ప్రపంచంలో ఎక్కడా లేని రీతిలో దాడి చేశారు. ఆ తిట్లనే దీవెనలుగా భావిస్తూ ముందుకు సాగుతూనే టీఎన్జీఓ నేతలు స్వామిగౌడ్, దేవీప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సిద్దిపేట ఉద్యోగ గర్జన వేదికగా 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అంటూ ఆమరణ దీక్షను ప్రకటించా. నిమ్స్ వైద్యుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ జరిగిన దీక్షకు పార్లమెంటులో అన్ని పార్టీల సహచర ఎంపీల మద్దతు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితో తెలంగాణ ప్రకటన వచ్చింది. కుట్రలు, కుహకాలతో తెలంగాణను అడ్డుకునేందుకు వలసవాదులు చివరికి పార్లమెంటులో పెప్పర్ స్ప్రే దాడి చేసే స్థాయికి దిగజారారు.

# ప్రపంచదేశాలకు తెలంగాణ ఉత్పత్తులు

**రంగారెడ్డి జిల్లా:** "తెలంగాణ బిడ్డలు కంపెనీలు స్థాపించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకున్నారు. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో తయారైన వ్యాక్సిన్లు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. తాజాగా రైలుకోచ్‌లను తయారు చేస్తున్నారు. ఇక్కడి నుంచి దేశ విదేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేయడం శుభపరిణామం, అభినందనీయం" అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్‌లో 'మేధా రైల్ కోచ్ ఫ్యాక్టరీ'ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ మాట్లాడారు. గతంలో తెలంగాణలో ఏదో తెలియని వెలితి ఉండేదని.. దాన్ని తీర్చి, తెలంగాణ పారిశ్రామిక రంగానికి ఊపు తెచ్చేందుకు టీఎస్ఐపాస్‌తో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని కేసీఆర్ చెప్పారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేనివిధంగా కఠిన నిబంధనలతో చట్టాన్ని తెచ్చామని.. సింగిల్ విండో విధా నం, దరఖాస్తు చేసిన 15 రోజుల్లోనే అనుమతులు, ఒకవేళ ఇవ్వకపోతే ఇచ్చినట్టే భావించి పరిశ్రమను స్థాపించుకునే వెసులుబాటు వంటివి కల్పించామన్నారు. ప్రభుత్వ కృషితోపాటు ప్రత్యేక పారిశ్రామిక పాలసీతో రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు.

# పటాన్‌చెరు-హయత్‌నగర్ మెట్రో రైలు విస్తరణ

**సంగారెడ్డి:** రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు మళ్లీ అధికారంలోకి రాగానే పటాన్‌చెరు-హయత్‌నగర్ వరకు మెట్రోరైలును విస్తరిస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. ప్రభు త్వం ఏర్పడిన తొలి కేబినెట్ భేటీలోనే దీనిని మంజూరు చేస్తూ నిర్ణయం తీసు కుంటామని, ఇది తన వ్యక్తిగత వాగ్దాన మని చెప్పారు. గురువారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరులో రూ.1,474 కోట్లతో నిర్మిం చిన 15,660 డబుల్ బెడ్రూమ్ ఇళ్ల టౌన్‌షిప్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల తాళాలను అందజేశారు. తర్వాత పటాన్‌చెరులో రూ.184 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాటా ్లడారు. నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఇంటింటికి నల్లా నీళ్లు, ప్రతి ఎక రానికి సాగునీరు అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేసీఆర్ చెప్పారు. ఏ ఉద్దేశంతో తెలంగాణ తెచ్చు కున్నామో, అదే ఉద్దేశంతో రాష్ట్రాన్ని ఆర్థికపరంగా, అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిను మళ్లీ గెలిపించండి

**ముఖ్యమంత్రి కెసిఆర్**
**పటాన్చెరుకి వరాల జల్లు**
**నియోజకవర్గానికి 128 కోట్ల నిధుల మంజూరు**
**పారిశ్రామిక వాడ ఇక రెవెన్యూ డివిజన్**
**పటాన్చెరుకి మెట్రో రైలు**
**రాయసముద్రం చెరువు సుందరీకరణకు హామీ**
**పార్టీలో జోష్ నింపిన సీఎం కేసీఆర్ పర్యటన**
**గులాబీ మయంగా మారిన పటాన్చెరు**
**తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు**
**సీఎం కేసీఆర్‌కు అపూర్వ ఘన స్వాగతం**



పటాన్చెరు: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని మూడోసారి నిండు మనస్సుతో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్టణంలో 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులకు గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే కూడా మైపాల్ రెడ్డి విజ్ఞప్తి మేరకు పటాన్చెరు నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించారు.

మియాపూర్ నుండి పటాన్చెరువు వరకు మెట్రో రైల్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 30 కోట్ల రూపాయల చొప్పున 90 కోట్ల రూపాయలు, జిహెచ్ఎంసి పరిధిలోని మూడు డివిజన్లకు 10 కోట్ల రూపాయల చొప్పున 30 కోట్ల రూపాయలు, 55 గ్రామపంచాయతీలకు 15 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు.

తనను ఎప్పుడు కలిసిన మీ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రధానంగా పటాన్చెరు నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసే వారిని.. వారి కోరికను మన్నించి అతి త్వరలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో ఐటీ పరిశ్రమ ఏర్పాటు ఏర్పాటు కోసం త్వరలోనే ఐటీ శాఖ మంత్రి రామారావును పంపిస్తామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సంవత్సరంలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. 1994 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యేగా సదాశివరెడ్డి పనిచేసిన సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోసం పటాన్చెరువులోని గల్లి గల్లి తిరగడం జరిగిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పటాన్చెరు ప్రాంతంలో నిరంతర విద్యుత్తు కోసం పరిశ్రమల యజమానులు, కార్మికుల ధర్నాలు చేసే పరిస్థితులు ఉండేవని అన్నారు. నేడు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు అప్పటి నాయకులు ప్రజలను అయోమయానికి గురి చేయడంతో పాటు లేనిపోని అపోహలు సృష్టించారని అన్నారు. ఈ మధ్య మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గతంలో ఆంధ్రాలో ఒక ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో ఐదు ఎకరాల భూమి కొనుగోలు చేసే పరిస్థితులు ఉండేవని.. నేడు తెలంగాణలో ఒక ఎకరా భూమి అమ్మితే ఆంధ్రాలో 10 ఎకరాలు కొనుక్కోవచ్చని వ్యాఖ్యానించారని అన్నారు. పటాన్చెరులో ఎకరా భూమి 30 కోట్లకు పోతుంది అంటే ఇది బంగారు తెలంగాణకు ప్రతిరూపం అన్నారు. మంత్రి హరీష్ రావు వచ్చాక వైద్యరంగం పరుగులు పెడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కులో 15000 మంది కార్మికులు పనిచేస్తున్నారని, ఈ విషయం తనకు ఎంతో ఆనందం కలిగిస్తోందని అన్నారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దేశంలో ఎక్కడా లేవని, ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణలో చేపడుతున్న సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆచరిస్తున్నాయని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే రాష్ట్ర రాజధాని కోసం వెళ్లాల్సిన పరిస్థితులు ఉత్పన్నం కావని తెలిపారు. వచ్చే ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ గారికి 56 ఇంచుల ఛాతి లేదు కానీ ఎక్కడ ఎవరికి ఏం కావాలో తెలిసిన మహోన్నత నాయకుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవార్డుల్లో సింహభాగం తెలంగాణ రాష్ట్రానికి లభిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు..



## ట్యాంక్ బండ్‌కు తరలిన అంబర్ పేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు

అంబర్పేట్, జూన్ 22 (వాయిస్ టూడే) తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చివరి రోజు ట్యాంక్ బండ్ జలదృశ్యం వద్ద అమరవీరుల స్మారక చిహ్నంను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. దీనికి అంబర్ పేట నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో గత 22 రోజులుగా మనం సాధించిన ప్రగతిని నివేదించుకున్నామన్నారు. ప్రతిరోజు ఒక్కో శాఖ తమ నివేదికను సమర్పించడం చూసామని చెప్పారు. తెలంగాణ రావడానికి కారకులైన అమరవీరుల కోసం హైదరాబాదులో ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించి జాతికి అంకితం చేస్తున్నారన్నారు. మనం ఏ విధంగా అమరవీరులను స్మరించుకోవాలో అంతకన్నా గొప్పగా స్మరించుకునేలా స్మారకాన్ని స్థాపించడం జరిగిందని చెప్పారు. ప్రతిరోజు అమరవీరులను జ్ఞాపకం చేసుకునే విధంగా సీఎం కేసీఆర్ మన మదిలో ఉంచారు అన్నారు. ఇది అందరూ గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధిని చూసి సంతోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, రామారావు, ప్రవీణ్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని బైక్ లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్




పటాన్ చెరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతున్న విషయం పై టీపీసీసీ ఆదేశాల మేరకు పటాన్ చెరు నియోజకవర్గంలో ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది దగా నిరసన కార్యక్రమం చేపట్టి, కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన లిపటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో కార్యక్రమ ఇంఛార్జి జైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్స్, మండల్ ప్రెసిడెంట్స్, టౌన్ ప్రెసిడెంట్స్, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్స్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు

# కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబం తప్పా బాగుపడింది ఎవరూ లేరూ....?

## టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి,జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):– కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల కాలంలో రాష్ట్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోక ప్రజలు అవస్థలు పడుతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధిని పక్కకు పెట్టి దశాబ్ది ఉత్సవాల పేరుతో స్థానిక సంస్థల నిధులను దుర్వినియోగం చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ దశాబ్ది ఉత్సవాల తీరును ఎండగట్టారు. గత పదేళ్ల కాలంలో అవినీతితో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చిన కెసిఆర్ పాలనను నిరసిస్తూ పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో 10 తలల కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబం తప్పా రాష్ట్రంలోని ఏ ఒక్క కుటుంబం కూడా అభివృద్ధి చెందలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కరదర్శి దుర్గం భాస్కర్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కరదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కరదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్, బోడుప్పల్ మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్ గౌడ్, పోగుల వేరరెడ్డి,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ గుప్త,మేడిపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు ఐలేష్ యాదవ్,హరినాద్ రెడ్డి,తోటకూర మల్లేష్ యాదవ్,పోగుల దిలీప్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తోటకూర రాజు యాదవ్,సింగిరెడ్డి రాజు రెడ్డి,రాపోలు ఉపేందర్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,విశ్వం గుప్త,మురళి,మహేందర్, మేకల యాదగిర్, శ్రీనివాస్ రెడ్డి,ఏ రాములు,రాపోలు రామస్వామి,మైసిగళ్ల రాజు,జానీ యాదవ్,బీరప్ప,గణేష్ నాయక్,రాపోలు చంటి,అరవింద్ గౌడ్,సురేష్,మహేష్,శివ, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ దశబ్ది ఉత్సవల్లో అమర వీరుల సంస్మరణ దినోత్సవం పాల్గొన్న మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు

బోడుప్పల్, జూన్ 22 (వాయిస్ టుడే ): బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయం యందు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజున అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి సమర్పించి నివాళి అర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకొని రెండు నిముషాలు మౌనం వహించారు తరువాత కార్పొరేటర్ల ప్రజాసేవకు గుర్తుగా వారిని శాలువాతో సత్కరించి ఉత్తమ ప్రజాసేవ సెర్టిఫికేట్ (సి డి ఎమ్ ఏ ) వారి ద్వారా మరియు మెమంటో మేయర్ చేతులమీదుగా అందించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్లు అందరు కలిసి మేయర్ ని, డిప్యూటీ మేయర్ ని సత్కరించరు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ , కార్పొరేటర్ లు, కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ మంజులత , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ అమరులకు త్యాగాలు మరువలేనివి

### ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

ఉప్పల్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరుల సంస్కరణ దినోత్సవం కార్యక్రమం ఎలిఫెంట్ చౌరస్తా మల్లాపూర్ లో ఘనంగా జరిగింది.అనంతరం నూతనంగా నిర్మించిన అమరవీరుల స్థూపంను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మల్లాపూర్ డివిజన్ కార్పొటర్ పన్నలా దేవేందర్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభ లో అమరవీరలకు నివాళులు అర్పించి, మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అమరవ్నీరుల త్యాగాలను స్మరించేందుకు జ్వలించే అమర జ్యోతి ని నిర్మించి నేడు ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఇన్చార్జ్ నోడల్ ఆఫీసర్ , ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కుమార్ అరుణకుమారి, కాప్రా డిప్యూటీ కమిషనర్ శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నాగేందర్ , హరి లాల్, నాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నందీశ్వర రెడ్డి, ఎల్బీనగర్ జోనల్ యు బి డి డైరెక్టర్ రాజ్ కుమార్, హర్టికల్చర్ ఆఫీసర్స్ మేధా, నర్సింగరావు, సుష్మ, బాలు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రమాదేవి ,శ్రీనివాస్, ఎస్. డబ్ల్యూ. డి.ఈ. చందన, శానిటేషన్ సూపర్వైజర్ సుదర్శన్, డి.ఈ. నాగమణి , ఏ.ఈ సాయి కిరణ్ , వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు జేరిపోతులు ప్రభుదాస్, పన్నలా దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాజ్జురీ పావని మణిపాల్ రెడ్డి, సింగిరెడ్డి ధన పాల్ రెడ్డి, గుండరపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, వేముల సంతోష్ రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహేందర్ రెడ్డి, దప్పు గిరిబాబు, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, పల్లే నరసింగరావు, డాక్టర్ బి. వి. చారి, ఎం.డి ముస్తాక్, కాటి పల్లి రవీందర్ రెడ్డి, పిట్టల నరేష్ ముదిరాజ్, గిల్బర్ట్, కుమార స్వామి, తాండ వాసుదేవ్ గౌడ్, అంజి, జెసిబి రాజు, మస్కా సుధాకర్,గుడి మధుసూదన్ రెడ్డి, , నంది కంటి శివ, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు , మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉప్పల్ శిల్పారామం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్.. ఉప్పల్ స్కైవాక్ ఈనెల 26న మంత్రి కేటీఆర్‌చే ప్రారంభం

### ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

ఉప్పల్ ,జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు చే త్వరలో ఈనెల 26 సోమవారం రోజున ప్రారంభించనున్న ఉప్పల్ శిల్పారామం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, ఉప్పల్ స్కైవాక్ లను సందర్శించి ఏర్పాట్లను అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమంలో శిల్పారామం జనరల్ మేనేజర్ అంజయ్య , హెచ్ఎండిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు, డి ఈ అరుణ, ఏఈ వెంకటేష్, జిహెచ్ఎంసి ఉప్పల్ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, వేముల సంతోష్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, పల్లె నర్సింగరావు, సత్యపాల్ రెడ్డి, కంకణాల శ్రీకాంత్ రెడ్డి, జెసిబి రాజు,నంది కంటి శివ, అశోక్, భరత్ రెడ్డి, సల్ల శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శిల్పారామం సిబ్బంది, హెచ్ఎండిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్ బీ కాలనీలో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

కూకట్‌పల్లి, జూన్ 22(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా కెపిహెచ్బి కాలనీలో టిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి చేపట్టిన బైక్ ర్యాలీని గురువారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రారంభించారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ పురవీధుల్లో తిరుగుతూ ట్యాంక్ బండ్ వరకు వెళ్లారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించిందని తెలిపారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పరచి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ దక్కిందని అన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు నాయకత్వంలో కూకట్ పల్లి లో ప్రజా సమస్యలన్నీ పరిష్కరించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి రాజేష్, పాతూరు గోపి, సాయి శ్రీనివాస్, మస్తాన్, మహబూబ్ తదితరులు ఉన్నారు.




## అంతర్జాతీయ యోగా దినోత్సవం సంధర్భంగా శ్రీ సప్తగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం సర్టిఫికెట్ల పంపిణి

శ్రీ సప్తగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గడప కొటేష్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ కోదండ రామాలయంలో యోగా శిక్షణ తీసికున్న బాలికలకు సర్టిఫికెట్లు పంపిణి మరియు వారితో కలిసి యోగా చేయడం జరిగింది. అదేవిధంగా ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ సప్తగిరి లైన్స్ క్లబ్ సంగీత శిఖర సామానులు ఆచార్య శ్రీ రంగాచార్యుల ఘనంగా సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమములో లయన్ అధ్యక్షులు గడప కొటేష్ కుమార్ లయన్ జోనల్ చైర్పర్సన్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి సెక్రటరీ కంటే రామచంద్రం ట్రెజరర్ గునుకుల సత్యనారాయణ రెడ్డి కొండం అంజిరెడ్డి కొంకటి రవి (ఎన్జీవో) గడప నారాయణ గాజుల వేణుకుమార్, విజయ్ కుమార్ చిగుర్ల శ్రీనివాస్ సత్యనారాయణ రాజు కడారి అయిలన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## విజయవంతంగా ఇంటింటికీ బిజెపి

పెద్ద శంకరంపేట: బిజెపి రాష్ట అధ్యక్షుడు బండి సంజయ్ అధేశాల మెరకు గురువారం చేపట్టిన " ఇంటింటికీ బిజెపి " కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసారు. నియోజక వర్గాల వారిగ మండల పరిధి వారిగా ఉన్న నాయకులు ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్నా సంక్షేమ పథకాలను వివరిస్తు " ఇంటింటా బిజెపి " కార్యక్రమాన్ని విజయవంతం చేసారు .ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట బిజెపి అధ్యక్షుడు కోనం విఠల్ పటేల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భరత దేశం అభివృద్ధి బాటలో నడుస్తుంది మరియు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ పటేల్, యువ మోర్చా అధ్యక్షుడు కృష్ణ పటేల్, ఓబీసీ అధ్యక్షుడు శ్రవణ్ , మరియూ బూత్ కమిటీ సభ్యులు తధిధరులు పాల్గొన్నారు.




## విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్

నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అమ్ముతున్నా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో DEOగారు అందుబాటులో లేనందున సూపర్డంట్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విచ్చలవిడిగా కనీసం ఫీజుల బోర్డు కూడా పెట్టకుండా పేరెంట్స్ కమిటీలు లేకుండా ఫీజులు పెంచుతూ పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అమ్మతో అధిక ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను తమ పాఠశాలల్లోనే కొనాలంటు ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యను వ్యాపారం పలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు చేస్తున్నప్పటికీ ఇప్పటికీ కనీసం అధికారులు పాఠశాలల పైన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని కార్పొరేట్లకు ప్రైవేట్ సంస్థలకు కొమ్ముకొస్తున్న అధికారులు నిద్రమత్తును వీడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.




## రైతు రుణమాఫీ చేయాలి: రైతు సంఘం

కోదాడ ,జూన్ 22( వాయిస్ టుడే) రాష్ట్రంలో రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో కోదాడ తహసిల్దార్ శర్మ కి మెమోరాండం ఇస్తున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ వీరయ్య ,సంగమయ్య ,కిషోర్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కరస్పాండెంట్ పై హాత్యాయత్నం

### సూర్యాపేట జిల్లా కోదాడ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ హత్యకు కుట్ర.. రు. 50 లక్షల సుఫారీతో స్కెచ్

కోదాడ ,జూన్ 22(వాయిస్ టుడే) డీసీఎంతో కారును గుద్దించి చంపేందుకు ప్లాన్ చివరి నిమిషంలో తప్పించుకున్న కరస్పాండెంట్ నిందితులపై ఐపీసీ 120బి. 307 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


# మరణించినా.. ఆయన చూపు సజీవం!

### గుండెపోటుతో యువకుడు మృతి

### నేత్రదానం కోసం కుటుంబాన్ని ఒప్పించిన తోటి స్నేహితులు

### నేత్రదానం చేసిన ఆదర్శ కుటుంబం



గోదావరిఖని : జూన్ 22 (వాయిస్ టుడే న్యూస్) మరణించినా... ఆయన చూపు మాత్రం బ్రతికే ఉన్నాయి. నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి వెలుగులు ప్రసాదించాయి. కరీంనగర్ లోని హనుమాన్ నగర్ కు చెందిన బెజ్జంకి రవీంద్ర చారి(33) గురువార గుండెపోటుతో మృతి చెందాడు. గోదావరిఖని లోనే కొంత కాలం చదువుకున్న రవీంద్ర చారి, ప్రస్తుతం కరీంనగర్ లోనే కుటుంబంతో ఉంటూ.., ఓ ప్రైవేట్ బ్యాంక్ లో కలెక్షన్ బాయ్ గా పని చేస్తున్నాడు. రవీంద్ర చారి అకాలమరణంతో, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధిస్తున్నారు. నేత్రదానంతో మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని, సమాజ హితం కోసం రవీంద్ర చారి నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావాలని కుటుంబ సభ్యులకు, రవీంద్ర చారి మిత్రులు గోలివాడ ప్రదీప్ కుమార్, వినోద్ పాండే, పొనుగంటి కార్తిక్, జంపాల రాజేష్ అవగాహన కల్పించారు. దీనితో సమాజ హితం కోసం స్పందించిన ఆయన భార్య లావణ్య, తల్లిదండ్రులు రామస్వామి, సరోజన, సోదరుడు మొగిలి, వదిన మంజుల, మామ రమేష్ బాబు, అత్త ఉమా, బావమరిది మహేశ్వర్ ముందుకు వచ్చారు. ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ సతీష్ ద్వారా సేకరించిన నేత్రాలను, హైదరాబాద్ లోని ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు కు తరలించారు. నేత్రదాత రవీంద్ర చారికి ఘనంగా నివాళు లర్పించారు. భర్తను కోల్పోయిన భార్య, కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులు విషాదంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి నేత్రదానం చేయడం గొప్ప విషయమని మృతుని స్నేహితులు కన్నీటితో కొనియాడారు. స్నేహితుని మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా, సమాజ హితం కోసం నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, ప్రతినిధులు రాజమౌళి, భీష్మాచారి, కే.ఎస్.వాసు అభినందించారు.




## పూర్వ విద్యార్థి వితరణ

కోదాడ/నడిగూడెం :జూన్ 22(వాయిస్ టుడే ) నడిగూడెం శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో1969 లో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థి,ప్రముఖ డాక్టర్ పాలడుగు రాంబాబు (చర్మవ్యాధి నిపుణులు,విజయవాడ) తన తల్లిదండ్రులైన పాలడుగు వెంకట సుబ్బమాంబ,వెంకట కోటేశ్వరరావులు జ్ఞాపకార్థం పాఠశాలకు 30వేల విలువైన రెండు బీరువాలు,కంప్యూటర్ టేబుల్,ఎలక్ట్రానిక్ సామాగ్రిని బహూకరించారు.కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి సలీమ్ షరీఫ్ మాట్లాడుతూ ఐదున్నర దశాబ్దాల క్రితం తాను చదువుకున్న పాఠశాలను మరువకుండా అభివృద్ధిలో భాగస్వాములు కావడం గొప్ప విషయమన్నారు.కాగా 1969లో పాఠశాలలో 9వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు ఇటీవలే ఆత్మీయ సమ్మేళనం జరుపుకుని పాఠశాల అభివృద్ధికొఱకు పాటుబడాలని తీసుకున్న నిర్ణయం లో భాగంగా తన వంతుగా విరాళమిచ్చినట్లు డాక్టర్ రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైనం శోభన్ బాబు,సామినేని శ్రీనివాసరావు, మిరాజుద్దీన్, సుబ్రహ్మణ్యం, యం డి మౌలానా,బత్తిని శ్రీనివాసరావు, అహల్యాదేవి,పర్వతాలు,సత్యనారాయణ,లలితకుమారి, సత్యం దాతను అభినందించారు.

## అభినందన సభ



కోదాడ ,జూన్ 22(వాయిస్ టుడే): కోదాడ యంయస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అభినందన సభ.కోదాడ లోని యం యస్ విద్యా సంస్థల ల లో గురువారం నాడు శ్రీ సాయి వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థి అల్ ఇండియా యూనివర్సిటీ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ 73 కేజీలలో ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా,అదే విధంగా యం యస్ కళాశాల విద్యార్థిని యం. యశస్విని నీట్ లో 522 మార్కులు సాధించిన సందర్భంగా,యం.యస్ కళాశాల విద్యార్థిని వేముల రమ్య ఇంటర్ 2023 మార్చి లో జరిగిన పరీక్షలలో MPHW ప్రదమ సంవత్సరం లో 458/500 కళాశాల స్థాయిలో ప్రథమంగా నిలిచిన సందర్భంగా,యం యస్ జూనియర్ కళాశాల విద్యార్థిని యస్ కె సానియా ద్వితీయ సంవత్సరం లో 960/1000 సాధించి కళాశాల లో ప్రధమ స్థానంలో నిలిచిన సందర్భంగా చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీ ఈ వో యస్ యస్ రావు లు శాలువాతో సన్మానించి,మెమెంటో అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యం యస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట రంగారావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## మోడీపాలనలో ప్రగతిబాటలో దేశం

వరంగల్, వాయిస్ టుడే : ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని వరంగల్ తూర్పు బీజేపీ నాయకుడు గంట రవికుమార్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా బుధవారం ఒక్క రోజు 35 లక్షల కుటుంబాలతో బీజేపీ మమేకం అయ్యే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42 డివిజన్ లో చేపట్టిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంతో బీజేపీ తూర్పు నేత గంట రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రంగశాయపేటలోని 186, 187, 190,191 బూతుల పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ప్రధాని మోడీ హయాంలో జరిగిన అభివృద్ధి వివరించారు. అలాగే కరపత్రాలను పంచుతూ కేంద్ర అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ఇచ్చే నిధులను ప్రక్క దారిలో మళ్లిస్తోందన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైందని వివరించారు. సీఎం కేసీఆర్ మళ్లీ గెలిచేందుకు జిమ్మికులు చేసే ప్రయత్నం చేస్తున్నారని, బీజేపీ, మోడీని తిడుతూ కేసీఆర్ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ఒక్కో కార్యకర్త తమ పరిధిలోని బూత్ లో కనీసం వంద కుటుంబాల వద్దకు వెళ్లి కలువాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ 9 ఏండ్ల పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.

## బచ్చన్నపేట ఎస్సై నవీన్ కుమార్ సస్పెండ్



బచ్చన్నపేట : విధుల్లో నిర్లక్ష్యం చేసిన ఎస్ఐపై సస్పెన్షన్ వేటు పడింది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పొచ్చన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ యంపిడిఓ నల్లా రామకృష్ణయ్య కేసు విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా తాత్సారం చేయడంతో సీపీ బచ్చన్నపేట ఎస్ ఐ పై వేటు వేశారు. పోలీస్ అధికారిగా చేయాల్సిన విధులు చేయకుండా, గతంలో నమోదైన కేసుల్లో దర్యాప్తు మరియు విధుల్లో ఆలసత్వంతో వ్యవహారించినందుకు బచ్చన్నపేట ఎస్. ఐ నవీన్ కుమార్ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేసారు.

# తెలంగాణ అమరవీరులకు జోహార్లు

### తెలంగాణ సాధనలో ఉద్యమించిన ఉద్యమకారులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ,జూన్ 22(వాయిస్ టుడే) త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో అమరుల ఆశయం- స్వపరిపాలన లక్ష్యాన్ని సాధించడం ప్రభుత్వం లక్ష్యం అని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ నందు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాళు లర్పించారు. అనంతరం 200 మంది తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......దశాబ్ది వేడుకల్లో అమరవీరులను స్మరించుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో అమరవీరులను స్మరించుకుంటూ, ఉద్యమ కారులను సత్కరించుకునే గొప్ప అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఎన్నడు మర్చిపోదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను, పోరాటాలకు చిహ్నంగా బి.ఆర్.యస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తూ, వారికి దశాబ్ది వేడుకల సందర్భంగా ఘన నివాళులర్పిస్తుందని అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ఏర్పడిన తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు.సుపరిపాలన ఫలాలను సమస్త సమాజానికి అందించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శం అని ఆయన అన్నారు.దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న సకల దరిద్రాలను దూరం చేసి ప్రజలను కష్టాల కడలి నుంచి గట్టెక్కించే ఆ మహాయజ్ఞం మహోజ్జ్వలంగా సాగిందనడానికి తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రస్థానమే నిదర్శనం అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమర వీరులకు గుర్తుగా హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించిన అమరుల స్మారక చిహ్నాన్ని సీఎం శ్రీ కేసీఆర్ ప్రారంబించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. అలాగే మలిదశ ఉద్యమకారులైన శ్రీకాంతచారి ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసి అమరులయ్యారు. తెలంగాణ ఉద్యమంలో వీరి పాత్ర ముఖ్య భూమిక పోషించింది అని అన్నారు.సాధించుకున్న తెలంగాణ దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అభివృద్ధి విషయంలో గానీ, సంక్షేమ పథకాల విషయంలో గాని తెలంగాణ రాష్ట్రమే ముందు ఉన్నది అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వంద సంవత్సరాలకు ఏ విధంగా అభివృద్ధి జరగాలో అంత అభివృద్ధి 10 సంవత్సరాలలోనే జరిగింది అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కూడా అదే యంత్రాంగం ఉన్నది కానీ అప్పుడు అభివృద్ధి జరగలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత చాలా అభివృద్ధి జరిగింది అని తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాతేనే అభివృద్ధి జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సీతారాం రెడ్డి, మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, విశ్వేశ్వరరావు, కడారి వెంకటయ్య, కస్తూరి నర్సయ్య,సట్టు నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథ, కందుల మధు, శాంత, చుండూరు ఉపేంద్ర , మైనంపాటి ప్రభాకర్ రెడ్డి, ఎలక కవిత, పిట్టల భాగ్యమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధు,షఫీ, మేదర లలిత,పాప్పం సభ్యులు డాక్టర్ బ్రహ్మం, నాయకులు దేవమణి, గంధం పాండు, సంపేట ఉపేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అమరుల త్యాగం అజరామరం

**రాష్ట్ర సాధనలో వారి పాత్ర చిరస్మరణీయం**

**త్యాగాల పునాదుల మీదనే రాష్ట్ర సాధన**

**మంత్రి జగదీష్ రెడ్డి**

**సూర్యాపేటలో ఘనంగా అమరవీరుల దినోత్సవం**



సూర్యాపేట, జూన్22 (వాయిస్ టుడే) రాష్ట్ర సాధనలో అమరుల త్యాగం అజరామరమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొనియాడారు. తెలంగాణా రాష్ట్ర చరిత్రలో వారి పాత్ర చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. వారి స్పూర్తి వర్తమానానికి అందించాలి అన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని ఆయన స్పష్టం చేశారు. అందులో భాగంగానే ప్రతి ఏటా అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.రాష్ట్రవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకలలో బాగంగా చివరి రోజు అయిన అమరవీరుల దినోత్సవాన్ని సూర్యపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరులను స్మరిస్తూ ఏర్పాటు చేసిన ర్యాలీలో మంత్రి జగదీష్ రెడ్డి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఎస్ వి ఇంజినీరింగ్ కళాశాల నుండి మొదలైన ర్యాలీ మెడికల్ కలశాల,కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా,పూల సెంటర్, పి ఎస్ ఆర్ సెంటర్ మీదుగా చర్చి కాంపౌండ్, ఖమ్మం రోడ్,అమ్మా గార్డెన్స్ ఎదురుగా 100 ఫీట్ల రోడ్ నుండి కుడకుడా రోడ్, కొత్త బస్ స్టాండ్, తెలంగాణ తల్లి విగ్రహం, యం జి రోడ్, శంకర్ విలాస్ సెంటర్, రైతుబజార్ మీదుగా సద్దుల చెరువు (మినీ ట్యాన్క్ బండ్)వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీ చేరుకుంది.అనంతరం అక్కడ అమరవీరులకు నివాళులు అర్పించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మీదట అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలకు వేదికపై ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన దశాబ్దిఉత్సవాల ముగింపు వేడుకలలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధన కొరకు జరుగుతున్న ఉద్యమ సమయంలో కేంద్రం పన్నిన కుట్రలకు,విపక్షాలు చిందిన విషపు రాజకీయాలకు వారు ఆత్మలను బలిదానమిచ్చారని ఆయన తెలిపారు. వైరి వర్గాలు అనుకున్న చంద్రబాబు, వై ఎస్ ఆర్ లు తెలంగాణా అంశంలో ఒక్కటై చేసిన కుయుక్తులు కుడా వారి బలిదానాలకు కారణమయ్యాయని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రకటన వెలువడిన మీదట వైరి వర్గాలు ఒక్కటై తెలంగాణాకు వ్యతిరేకంగా సీమాంధ్రులు ఏకం కావడం కుడా వారి బలిదానాలకు కారణాలలో ఒక్కటి అని ఆయన చెప్పారు. అటువంటి అమరవీరుల కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండ దండలు ఎప్పుడూ ఉంటాయన్నారు.అమరవీరులను స్మరించుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల దినోత్సవం ఏర్పాటు చేసిందన్నారు.త్యాగాల పునాదుల మీదనే రాష్ట్ర సాధన సాధ్యమైందన్నారు.రాష్ట్ర సాధనలో మంత్రి పదవిని త్వజించిన దివంగత నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అధికారిక నివాస గృహం జలదృశ్యం నుండే 2001 లో రాష్ట్ర సాధన ఉద్యమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అంకురార్పణ చుట్టారన్నారు.అటువంటి ఉద్యమం పై నీలి నీడలు కమ్ముకునేలా నాటి సీమాంధ్ర పాలకులు వారికి వత్తాసు పలుకుతున్న తెలంగాణా ప్రాంత నాయకులు అపోహలు, అనుమానాలు సృష్టించారన్నారు.దానికి తోడు మీడియా హౌజ్ లు విషపు రాతలతో ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కుట్రలు పన్నారన్నారు.

రాష్ట్ర సాధనలో ఉద్యమ పార్టీని చీల్చి తెలంగాణ ఉద్యమాన్ని నిరుగార్చేందుకు చేసిన ప్రయత్నాలు ఆయన వివరించారు. వాటన్నింటిని అధిగమించి ఉద్యమం తొలి ప్రస్థానంలో ఉద్యమ నేతగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పక్కకు తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి అన్న మాటకు కట్టుబడి రాష్ట్రాన్ని సాధించారని ఆయన కొనియాడారు.రక్తం చింద కుండా,హింస ప్రజ్వరిల్ల కుండా రాష్ట్రాన్ని సాధించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ బయలు దేరితే విపక్షాల కుట్రలు,కుతంత్రాలు, కుయుక్తులకు తల్లడిల్లిన యువత ఆత్మ బలిదానాలకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో కుమిలి పోయిన ముఖ్యమంత్రి కేసీఆర్ తాను స్వయంగా బలిపీఠమెక్కి రాష్ట్రాన్ని సాధించారని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. అటువంటి తరుణంలో సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో తొమ్మిదేళ్లగా సాగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారిందన్నారు.అమర వీరుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాదించిందన్నారు.బీళ్లుగా మారిన పంటపొలాలకు సమృద్ధిగా సాగునీరు, ఇంటింటికి మంచినీరు,24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాలో తెలంగాణా రాష్ట్రంతో మరెవరూ పోటీ పడలేని విదంగా మార్పు తీసుకొచ్చామన్నారు. ఆధునిక దేవాలయలుగా విరాజిల్లుతున్న రైతు వేదికల మీదనే రైతు పండుగ,త్రాగు నీరిచ్చిన ట్రీట్మెంట్ ప్లాంట్ల వద్దనే నీళ్ల పండుగ శాంతిసామ రస్యాలు ఫరీడవిల్లుతున్న చోట సురక్షా దినోత్సవ వేడుకలు, పల్లెల్లో పల్లె ప్రగతి,పట్టణాల్లో పట్టణ ప్రగతి దినోత్సవం జరుపుకున్నామన్నారు.ఒక్క మాటలో చెప్పాలి అంటే ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన రాష్ట్రవతరణ వేడుకలు ప్రపంచ చరిత్రలోనే అరుదైన ఘట్టంగా ఆయన అభివర్ణించారు.ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం భాగస్వామ్యంతో జరుపుకున్న దశాబ్దిఉత్సవాలు చరిత్రలోనే అపురూపమైన ఘట్టంగా మిగిలిపోతయాన్నారు. ఇటువంటి అరుదైన ఘట్టంలో అధికారుల పాత్ర శ్లాఘనీయమన్నారు. విధానాలు రూపొందించడం వరకే పాలకుల పాత్ర ఉంటుందని అమలు పర్చాల్సిన పాత్ర అధికారులదే నన్నారు.అటువంటి విధానాలు అమలు పరచడంలో ప్రభుత్వ ఉద్యోగులు రేయింబవళ్లు శ్రమించినందునే 21 రోజుల పాటు నిరంతరంగా సాగిన రాష్ట్రవతరణ దినోత్సవ వేడుకలు విజయవంతంగా సాగాయని మంత్రి జగదీష్ రెడ్డి ప్రశంసించారు.జిల్లా కలెక్టర్ వెంకట్రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలోజిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ,గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్ పి వైస్ చైర్మన్ గోపాగాని వెంకట్ నారాయణ్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనిది

**ఎన్ టి వై ఎస్ ఎస్, అధ్యక్షుడు బిజిగిరి నవీన్ కుమార్**

**అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన యువజన సంఘాల నేతలు**



కరీంనగర్ జూన్ 22(వాయిస్ టుడే )అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని నవ తెలంగాణ యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బిజిగిరి నవీన్ కుమార్ అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద నవ తెలంగాణ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను వెలకట్టలేమని అమరవీరుల త్యాగం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందని.తెలంగాణ సాధన కోసం శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య,మరి ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను అర్పించారని,మలిదశ తెలంగాణ ఉద్యమంలో చాలామంది విద్యార్థులు అమరులై ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కీలక పాత్ర పోషించాలని అమరవీరుల త్యాగాలు మరువలేనివ్వని ప్రభుత్వం అమరవీరుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు నిప్పు కనికల్లాగా పాల్గొని పోరాడారని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమాలు అమరులైన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని.అమరవీరుల కుటుంబాల్లో ఒకరికి పెన్షన్ ఇవ్వాలని అమరవీరుల త్యాగాలు గుర్తుచేస్తూ జిల్లా కేంద్రాల్లో లైబ్రరీ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గాదాం స్వామి యాదవ్,కరీంనగర్ విశ్వ సహాయ ఫౌండేషన్ కన్వీనర్ పులిమాటి సంతోష్, శ్రీ శాతవాహన ఎన్జీవో అధ్యక్షుడు గుండేటి శ్రీనాథ్, వంశీ, రాజు, అంజి ,అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్‌లో చేరతానని ప్రాధేయపడ్డ బండి సంజయ్

**బిజెపికి ఉన్న మూడు సీట్లు కూడా రావు**

**– సివిల్ సప్లయ్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**

కరీంనగర్, (వాయిస్ టుడే): బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్ కుమార్ వివాదాస్పదమైన వ్యాఖ్యలతో బిజెపి గ్రాఫ్ మొత్తం పడిపోయిందని రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. స్థానిక హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ సింగ్ మాట్లాడుతూ కాంట్రవర్సీ వర్డ్స్ తో పతాక శీర్షికలో ఉండాలన్న బండి ఆలోచన సరికాదని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఉన్న మూడు సీట్లు కూడా రావని అన్నారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ప్రచారం కు వెళ్లిన బండి సంజయ్ కి ఎదురుదెబ్బలే తగులుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాల గూర్చి బండికి చెప్తూ రివర్స్ అటాక్ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి కొరకు కేంద్రం నుండి ఏం నిధులు తీసుకొచ్చావో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరుతానని నన్ను ప్రాదేయపడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజకీయాలలోకి కుటుంబ సభ్యులను లాగడం విజ్ఞత కలిగిన రాజకీయ నాయకుడి లక్షణం కాదన్నారు. బిజెపి కాంగ్రెస్ రెండు కలిసి నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేయాలని బండి సంజయ్ ప్రచారం చేశాడని ఆరోపించారు. అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతుందని స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన అవార్డుల్లో ఎక్కువ శాతం తెలంగాణకే వస్తున్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలని హితువు పలికారు. సమావేశంలో నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పెండ్యాల మహేష్, కుర్ర తిరుపతి, తుల బస్కర్ పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో దగా దశాబ్దికి రావణ వద నిరసన కార్యక్రమం

వాయిస్ టూ డే (జూన్ 22): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ ప్రజాధనం వృధా చేస్తు పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని నిరసిస్తూ టీపీసీసీ పిలుపు మేరకు ఆలేరు పట్టణంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో "దగా దశాబ్దికి రావణ వధ" నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి ఆలేరు చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.ఈ నిరసన లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,అన్ని విభాగాల నాయకులు,ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## రైతులకు వెంటనే ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించాలి



మక్తల్ జూన్ 22 (వాయిస్ టుడే) రైతులు వ్యవసాయం కోసం తీసుకున్న లక్ష రూపాయలను రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పి సంవత్సరాలు గడుస్తున్నది, కానీ ఇంతవరకు రుణమాఫీ చేయలేదు ఏదో అరకొర చేసి ప్రభుత్వం చేతులు దులుపుకున్నది. కానీ రైతుల రుణము మాత్రం ఇంతకీ ఇంత పెరిగిపోయి రైతుకు శాపంగా మారినది. బ్యాంకు అధికారులు రైతులు రుణాలు చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు, కొత్త రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వము మాఫీ చేస్తదని రైతులు ఆశపడి వడ్డీ పెరిగిపోయి నానా కష్టాలు పడుతున్నారు. ఇంతవరకు రెన్యువల్ కూడా చేసుకోలేదు. కావున వర్షాకాలం ప్రారంభమైనందున పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను రైతులు ఆశ్రయిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం చెప్పిన ప్రకారంగా లక్ష రూపాయలు రుణమాఫీ చేసి కొత్త లోన్లు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతుబంధు సాకు చూపి రైతుల నడ్డి విరుస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రుణమాఫీ చేయాలని కోరుచున్నాము. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే రైతు పక్షపాతిగా రుణమాఫీ జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.

## బీటెక్ విద్యార్థి ప్రాణం తీసిన సెల్ఫీ

పరకాల (వాయిస్ టుడే) నడికుడ మండలం కంటాత్మకూరు లో సెల్ఫీ సరదాకు మరో విద్యార్థి బలయ్యాడు వాగు వద్ద ముగ్గురు విద్యార్థులు సెల్ఫీ తీసుకుంటుండగా వాగులో పడిపోయారు.ఇందులో ఇద్దరు క్షేమంగా బయటికి రాగా మహమ్మద్ ఇస్మాయిల్ అనే విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు వీళ్ళ ముగ్గురు వరంగల్ కిట్స్ కాలేజీలో బీటెక్ ఫస్టియర్ చదువుతున్నట్లు సమాచారం.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 22: సోను మండల్ మాదాపూర్ BRS పార్టీ కార్యకర్త అయినటువంటి బర్మ ప్రవీణ్ కుమార్ గారికి సోన్ మండల్ జడ్పీటీసీ జీవన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాదాపూర్ %దీ=ూ% పార్టీ నాయకులందరి సమక్షంలో సిఎం సహాయనిది చెక్కు అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అబ్దుల్ వకీల్, సల్ల కళ్యాణ్ రెడ్డి,బంటు సాయన్న పట్టేపు రాజు, మచ్చ గంగన్న తదితరులు పాల్గొన్నారు.


## ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి: పొన్నం శివాజీ గౌడ్**



నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 22 బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సూపరింటెంట్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పొన్నం శివాజీ గౌడ్ మాట్లాడుతూ : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలని అన్నారు జిల్లాలో అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నారు, అనేక కార్పొరేట్ పాఠశాలల్లో యదేచ్ఛగా ఫీజులు వసూళ్లు చేస్తూ, తల్లిదండ్రులను పీడిస్తూ పాఠశాలలు నడుపుతున్నారని, జిల్లాలో తగు అనుమతులు లేకుండా విద్యాసంస్థలు పదుల సంఖ్యలో బ్రాంచీలు ప్రారంభిస్తున్నారని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తున్న కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అక్షరాలు నేర్పే విద్యాసంస్థలను,అక్షరాలు అమ్మే దుకాణాలు గా మార్చేస్తున్నారనీ అన్నారు.యూనిఫారం,షూస్,టై,బుక్స్,స్పోర్ట్స్ డ్రస్ తదితర మెటీరియల్ తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారనీ.బుక్స్, యూనిఫాం పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారనీ,జిల్లా అధికారులు ఫీజులు నియంత్రించకపోతే పాఠశాలల ఎదుట బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామనీ అన్నారు.మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

## పసుపు పంటలో విత్తన శుద్ధి



నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 22: న్యూ వెల్మల్ గ్రామంలో యువ రైతు దిలీప్ కు పసుపు కు విత్తన శుద్ధి గురించి చెప్పి విత్తన శుద్ధి చేసి చూపెట్టడం జరిగింది.

**విత్తన శుద్ధితో ప్రయోజనాలు..:** విత్తనం, నేల ద్వారా వ్యాపించే తెగుళ్లు, పురుగులను సమర్థవంతంగా నివారించడానికి విత్తనశుద్ధి దోహదపడుతున్నది. శుద్ధికి వినియోగించే మందులు విత్తనంలోకి చొచ్చుకొనిపోయి శిలీంద్రాలను నాశనం చేస్తాయి. విత్తనశుద్ధి చేసిన తర్వాత మొలకెత్తిన లేత మొక్కలు నేలలో ఉన్న శిలీంద్రాల నుంచి రక్షణ పొందుతాయి.

**విత్తన శుద్ధి..:** ఎంపిక చేసుకున్న విత్తన పసుపుకు, కిలో విత్తనానికి 3 గ్రా. మాంకోజెబ్ లేదా 1 గ్రా. మెటలాక్సిల్ ం మాంకోజెబ్ 2 గ్రాము చొప్పున ఏదైన ఒక శిలింద్ర నాసిని మందు కారోపైరిపాస్ 2 మీ.లి లేదా మోనోక్రోటోపాస్ 1.5 మీ.లి లీటర్ల నీటికి కలిపిన ద్రావణం లో 30 నిమిషాలు నానబెట్టి తరువాత నీడలో అరబెట్టి వెంటనే విత్తుకోవాలి. విత్తన శుద్ధి చేసుకోవడం వలన పసుపుతో దుంపకుళ్ళు రోగాలు రాకుండా నివారణ చేయవచ్చు .అని వివరించడం జరిగింది.

వాయిస్ టుడే
జనగళం - జనహితం



# అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

**అమరుల త్యాగాలు వెలకట్టలేనివి**

**అమరుల స్థూపం వద్ద ఘన నివాళులు**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్**



సిరిసిల్ల, జూన్ 22 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం సిరిసిల్ల పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమర వీరులకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్ , రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్,,మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ , జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షులు సిద్దం వేణు , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్డీఓ టి శ్రీనివాసరావు,మున్సిపల్ చైర్ పర్సన్ , స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని 30 అమర వీరుల కుటుంబాలను సన్మానించారు.

తెలంగాణ స్వరాష్ట్ర సాధన లో అసువులు బాసిన వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. బి. వినోద్ కుమార్ మాట్లాడుతూ.అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని ఆయన అన్నారు. తెలంగాణను ఆంధ్ర ప్రాంతంలో కలిపినప్పుడే 1956లో ప్రత్యేక రాష్ట్ర ఆలోచన తెలంగాణ ప్రాంత ప్రజల్లో వచ్చింది అన్నారు. నైజాం సర్కార్ నుంచి విముక్తి కల్పించేందుకు మన పూర్వీకులు పోరాటం చేశారన్నారు. రాచరిక వ్యవస్థ నుంచి విముక్తి కల్పించారన్నారు. సమాజంలో పెత్తందారులు సామాన్య ప్రజలను అణగదొక్కిన చీకటి రోజులు 1946 నుంచి 1948 వరకు ఉండేవన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఈ వివక్షతకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేశారని గుర్తు చేశారు. సిరిసిల్ల ప్రాంతంలో చాలా రోజులు ఈ పోరాటం కొనసాగింది అన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోనూ తుపాకీ చెబట్టి పెత్తందార్లకు వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలు నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రతి కుటుంబానికి పోరాట చరిత్ర ఉందని అన్న ఆయన ఆ విషయాన్ని మన పెద్దల దగ్గర కదిలిస్తే గత చరిత్ర మొత్తం చెబుతారు అన్నారు. గత చరిత్ర తెలుసుకున్న వాడే భవిష్యత్తు చరిత్రను నిర్మిస్తాడని..... చరిత్ర తెలిసిన వాడే చరిత్రను నిర్మిస్తాడని ఆయన పేర్కొన్నారు. మలిదశ ఉద్యమం 2001లో కేసీఆర్ నేతృత్వంలో ప్రారంభ మైందన్నారు. ఇది అయ్యేదేనా అంటూ చాలా మంది తొలి రోజుల్లో ఎగతాళి చేశారని అన్నారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని పేర్కొన్న ఆయన ఉద్యమం ప్రారంభించిన తొలినాళ్లలో పోటీ చేసిన ఎన్నికల్లో కింద పడ్డ లేచి కొట్లాడినమని గుర్తు చేశారు. కేసీఆర్ ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా ఉండి ఆ పదవులను తృణప్రాయంగా త్యజించి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలోకి దూకారన్నారు. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రాంత సమాజానికి జరుగుతున్న అన్యాయాన్ని కేసీఆర్ గారు ప్రశ్నించారన్నారు. తెలంగాణ ప్రాంతంకు జరిగిన అన్యాయం కేసీఆర్ మదిలో ఉండబట్టే ఆనాటి అనేక వేదికల్లో ప్రశ్నించారని గుర్తు చేశారు.మలిదశ ఉద్యమంలో ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోవద్దని భావించి శాంతియుత ఉద్యమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2009 డిసెంబర్ వరకు ఒక్కరు కూడా ఉద్యమంలో ప్రాణాలు కోల్పోలేదని తెలిపారు. 2009 డిసెంబర్ లో అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసి దాన్ని వెనుక తీసుకున్న నేపథ్యంలో ప్రాణ నష్టం జరిగిందన్నారు. పలువురు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.గడిచిన 9 ఎండ్లలో

అమరుల ఆశయాలే స్ఫూర్తిగా, ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలే ఊపిరిగా, తెలంగాణ ఉద్యమ నినాదాలే మైలురాళ్లుగా, దేశంలోనే రాష్ట్రాన్నిసిఎం కేసిఆర్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని అన్నారు.రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలుపుతామని అన్నారు.రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్,,మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృతంలోని రాష్ట్ర ప్రభుత్వం అమరుల ఆకాంక్షలను నెరవేర్చుతూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి సామూహిక భోజనాలు చేశారు.అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం సిరిసిల్ల పాత బస్టాండ్ సమీపంలో పురపాలక సంఘం తెలంగాణ ఉద్యమ కారులను ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఉద్యమకారులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షులు సిద్దం వేణు , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్ లు బి సత్యప్రసాద్ ఎన్ ఖీమ్యా నాయక్ ,ఆర్డీఓ టి శ్రీనివాసరావు,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.



## జాఫర్‌పూర్‌లో ఇంటింటా మహాజన సంపర్క్ అభియాన్

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 22: సోన్ మండలంలోని న్యూ వెల్మల్ మాదాపూర్ జాఫర్ పూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా బూత్ నంబర్ 125,126 లో బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలని వివరిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి చిట్టచివరి నిరుపేద కుటుంబాలకు అందే విధంగా చేయడం,ఎక్కడ అవినీతికి తావు లేకుండా ప్రతి వ్యక్తికి జన్ ధన్ అకౌంట్ బ్యాంక్ ద్వారా ఖాతాలను తెరవడం, నిరుపేదలకు ఉజ్వల యోజన ద్వారా ఉచిత సిలిండర్ల పంపిణీ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా 36 కోట్ల మంది లబ్ధిదారులకు 1.32 లక్షల కోట్ల పంపిణీ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, మహిళా సాధికారికత కోసం స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా 11. 76 కోట్ల టాయిలెట్ల నిర్మాణం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 3 కోట్ల పైన పట్టణ మరియు గ్రామీణ గృహాల నిర్మాణం, సౌభాగ్య పథకం ద్వారా 2.88 కోట్ల ఇండ్లకు విద్యుదీకరణ, పీఎం స్వనిధి ద్వారా 48.2 లక్షల మందికి వీధి వ్యాపారులకు రుణాలు, జాతీయ బీసీ కమిషన్ ఏర్పాటు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా మహిళలకు రూపాయలు 6000 చెల్లింపు, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఐదు కోట్ల మందికి లబ్ధి, హైవేల నిర్మాణం రోజుకు 12 కిలోమీటర్ల నుండి 37 కిలోమీటర్ల వరకు, ఇలా అనేకమైన కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు. రారునున్న రోజుల్లో ప్రజలు తెలంగాణలో కూడా అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని , కేంద్రంతో పాటు ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వినోద్ కుమార్, జక్క ప్రశాంత్, సీనియర్ నాయకులు దేవన్న, బూత్ నాయకులు జక్క చిన్న సాయన్న,దినేష్, నవీన్, మాల గంగారెడ్డి డాక్టర్ నరేష్ హైమత్ నరసయ్య గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**



కరీంనగర్, జూన్ 22 (వాయిస్ టుడే): నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అమ్ముతున్నా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో DEO అందుబాటులో లేనందున సూపర్డంట్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విచ్చలవిడిగా కనీసం ఫీజుల బోర్డు కూడా పెట్టకుండా పేరెంట్స్ కమిటీలు లేకుండా ఫీజులు పెంచుతూ పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అమ్మతో అధిక ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను తమ పాఠశాలల్లోనే కొనాలంటు ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యను వ్యాపారం పలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు చేస్తున్నప్పటికీ ఇప్పటికీ కనీసం అధికారులు పాఠశాలల పైన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని కార్పొరేట్లకు ప్రైవేట్ సంస్థలకు కొమ్ముకొస్తున్న అధికారులు నిద్రమత్తును వీడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ఘన సన్మానం

రఘునాథపల్లి, జూలై 22,(వాయిస్ టుడే): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలం లోని వెల్ది గ్రామం సచివాలయంలో సర్పంచ్ కొయ్యల మల్లేశం ఆధ్వర్యంలో అమరుల త్యాగాలను స్మరిస్తూ గ్రామంలోని వంగల రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నీవల్ల అర్పించారు. కళాశాలకు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఆధ్యం పోసిన కళాకారులను సన్మానించుకోవడం ఒక శుభ పరిణామం అని వారు అన్నారు. ఉద్యమంలో పాల్గొని గుంతెత్తి గలాన్ని వినిపించిన కళాకారులకు సాలువతో సత్కరించడం జరిగింది. సత్కారం పొందిన వారిలో రాసమల్ల మల్లేష్, పెద్దగోని రాజు, జీడికంటి శ్రీను, నీలం భాస్కర్, కొడిదేటి శంకర్, కుమార్, కల్పగురి హరినాద్ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి, కార్యదర్శి సాయి బాబా, వార్డు సభ్యులు దర్శనాల రవి, పెద్దవారి రాజు, అశ్వరావు పల్లి గ్రామానికి చెందిన వరికుప్పల శేఖర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, పెన్షన్లు ఇవ్వడం తప్ప మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసింది ఏమి లేదు

**జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్(మాజి జెడ్పీ చైర్మన్)**

జగిత్యాల జిల్లా ప్రతినిధి(జూన్ 22,23)వాయిస్ టుడే :ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ ప్రజల సొమ్ముతో వేడుకలు చేయడాన్ని నిరసిస్తూ దశాబ్ది దగా అనే పేరిట నిరసన కార్యక్రమాన్ని గురువారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్(మాజి జెడ్పీ చైర్మన్) ఆధ్వర్యంలో ధర్మపురి లోని స్థానిక నంది విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ విగ్రహం మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ కి చేరుకొని ధర్నా చేపట్టినారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి తహసిల్దార్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2014 లో ముఖ్యమంత్రి కేసీఆర్ ధర్మపురి కి వచ్చి యజ్ఞాలు, యాగాలు చేసి ధర్మపురి ఆలయ అభివృద్ధికి 500 కోట్లు ఇస్తామని ప్రకటించారని ఇప్పుడు ఆ హామీ ఏమైందని,ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మోసపూరితమైన హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని, మిల్లర్లు ఇష్టారీతిన కటింగ్ పేరిట రైతుల కష్టాన్ని దోచుకుంటుంటే ఎంత మంది మిల్లర్ల పైన మంత్రి కొప్పుల ఈశ్వర్ చర్యలు తీసుకున్నారని అన్నారు

రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా రైతులే స్వయంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ క్యాంపు కార్యాలయం ముందు వడ్లు పోసి నిరసన తెలపడం జరిగిందని,తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రజానీకానికి తాగడానికి గుక్కెడు నీళ్ళు అందవని,విపరీతమైన కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మంత్రి కి పట్టింపు లేదని, కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయ్యకుండ కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని కొనుగోలు చేసేవారని,కల్యాణ లక్ష్మి,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, పెన్షన్లు ఇవ్వడం తప్ప మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసింది ఏమి లేదని,సిరిసిల్ల,సిద్దిపేట, గజ్వేల్ తరహాలో ధర్మపురి అభివృద్ది ఎందుకు జరగడం లేదో మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పాలని డిమాండ్ చేశారు.మాట్లాడితే జీవన్ రెడ్డి ని విమర్శిస్తూ బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసురుతూ తీరా సవాల్ ని స్వీకరించి సమయం ,తేదీ చెప్పాలని జీవన్ రెడ్డి అంటే దానికి ఇప్పటి వరకు స్పందన లేదని,న్యాయంగా ధర్మంగా మంత్రి గెలిచి వుంటే రీకౌంటింగ్ కి సిద్ధమని పిటిషన్ ఎందుకని దాఖలు చెయ్యడం లేదో చెప్పాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి,పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్,బ్లాక్ కాంగ్రెస్1 అద్యక్షులు కుంట సుధాకర్, నియోజకర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి,వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూదరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఈత వనం దగ్ధం

రాజన్న సిరిసిల్ల, జూన్ 22 (వాయిస్ టుడే) కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ సమీపంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ఈత,తాటి వనం దగ్ధం అయ్యింది సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ మంటలను ఆర్పే ప్రయత్నంచేస్తున్న సమయం మధ్యలోనే ఫైర్ ఇంజన్ లో నీళ్లు ఖాళీ కావడంతో తాత్కాలికంగా బోరు మోటర్ల ద్వారా ఫైర్ ఇంజన్ లో నీటిని నింపే ప్రయత్నం చేశారు విషయం తెలుసుకున్న వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఫైర్ ఇంజన్ సిబ్బందితో మంటలను ఆర్పే ప్రయత్నాన్ని దగ్గర ఉండి పరిశీలించారు .ఈత తాటి వనం దగ్ధం అవ్వడం తో జీవనోపాధి కోల్పోయమని ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని గీతా కార్మికులు వాపోయారు.

# అధికార పార్టీకి రోజులు దగ్గరపడ్డాయి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి**



పుల్కల్: గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రన్ని పాలిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి ఆరోపించారు గురువారం నాడు మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలను వెతికి తీసే జర్నలిస్టులపై ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆయన అనుచరులు అట్టి జర్నలిస్టులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతంగా కబ్జాలు చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధి చేయడంలో ఎందుకు లేదని ఆయన తీవ్రంగా మండిపడ్డారు ఆందోల్ నియోజకవర్గాన్ని తమ మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ చేసిన పనులే నేటికీ గుర్తుండిపోయేలా ఉన్నాయన్నారు ఇప్పుడున్న ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆందోల్ నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి చేశా రో చూపించాలని ఆయన సవాల్ విసిరారు నియోజకవర్గంలో ఎక్కడ ప్రభుత్వ భూములు .శిఖం భూములను కబ్జాలు చేయడ మే కాకుండా ప్రభుత్వ పథకాల్లో కమిషన్లు పొందడం వందల కోట్ల రూపాయ లను వెనకేసుకుంటున్న ఆందోల్ ఎమ్మెల్యే ఇక ఆందోల్ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రశ్నించారు క్రాంతి కిరణ్ చేస్తున్న అవినీతిపై వార్తల రూపంలో జర్నలిస్టులు వారు చేస్తున్న అవినీతిని బయట పెడితే ఎమ్మెల్యే అనుచరులు దాడులు చేయడం సిగ్గుమాలిన పని అన్నారు భూకబ్జాల క్రాంతి కిరణ్ గా మారారన్నారు అంతేకాకుండా పాత్రికేయులకు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది జర్నలిస్టులు తమ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోలీసు తూటాలకు, లాఠీలకు భయపడకుండా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన జర్నలిస్టులకు నేటి ప్రభుత్వంలో వారికి రక్షణా లేకుండా పోవడం దురదృష్టకరమన్నారు కావున ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రాబోయే ఎన్నికల్లో మళ్లీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతిని ఎండగడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి .దుర్గయ్య .అంజయ్య బోయిని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్ సిడిఆర్ మండల అధ్యక్షులు విక్రమ్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్ యూత్ మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ సాజిద్ గ్రామ అధ్యక్షులు మన్నె విట్టల్ ఉపాధ్యక్షులు చాకలి భాస్కర్ గ్రామ మైనార్టీ ఉపాధ్యక్షులు యండి. రజాక్ అలీ . ఎండి ఫయాజ్ ఎండి ఇస్మాయిల్ .ముది మాణిక్యం గ్రామ సర్పంచ్ పదమటి అరుణ యాదగిరి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన

### మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి



జగిత్యాల జిల్లా ప్రతినిధి(జూన్ 22,23)వాయిస్ టుడే:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణంలో 167,168 బూత్ ల నందు గడప గడపకు నరేంద్ర మోడి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు,పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరబతిని.అనిల్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి కళావతి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కసరపుశ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు నవీన్, నిఖిల్, మనోజ్,హరీష్ చిక్కు మొదలగువారు ఉన్నారు.

**గడప గడపకు బిజెపి**

బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ బోగ శ్రావణి పాల్గొన్నరు.ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణంలో 168,169 బూత్‌ల నందు గడప గడప బీజేపీ కార్యక్రమంలో నరేంద్ర మోడి గారి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు, మరియు పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో, అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉంది, పల్లెప్రగతి పట్టణప్రగతి పనులలో ప్రతి దాంట్లో కేంద్ర ప్రభుత్వ వాటా వుంది కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని ప్రజలకు తెలుపకుండా చేస్తున్నారు, ప్రజలకు ప్రతి ఒకటి తెలిసే విధంగా కరపత్రాలను ఇంటింటికి వెళ్లి బీజేపీ కార్యకర్తలు అందించడం జరుగుతుంది. జగిత్యాల కి చెందిన అధికార పార్టీ నాయకులు చేస్తున భూదందాలు, ఇసుక మాఫియా కాంట్రాక్టుల గురించి ఒక న్యూస్‌పేపర్‌లో, ఒక యూట్యూబ్ చానెల్‌లో ప్రముఖంగా వచ్చింది దానిపై స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు వివరణ ఇవ్వాలి.దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని కేవలం అధికార పార్టీ నాయకుల ప్రచారాలకు హంగు ఆర్భాటాలు చూపేటుకోడానికి ఉపయోగించడం దారుణమన్నారు. దేశంలో, మన రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రతీ బూత్ లో బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరబతిని. అనిల్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి కళావతి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కసరపు.శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు నవీన్, నిఖిల్, మనోజ్,హరీష్ చిక్కు మొదలగువారు ఉన్నారు.

## కాంగ్రెస్ నేత లక్షణ్ కుమార్ కుమార్‌కు మంత్రి కొప్పుల సవాల్



జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 22,23)వాయిస్ టుడే:ప్రెస్ మీట్ లో మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలతో ప్రజలను, కోర్టును మభ్య పెడుతున్నారు.లక్ష్మణ్ కుమార్ కు జీవన్ రెడ్డి వంత పాడుతున్నారు. ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ తాళాలు ఈసీ దగ్గరే ఉన్నాయి.స్ట్రాంగ్ రూమ్ ఎవరూ ఓపెన్ చేయలేదు.కలెక్టర్ సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్ ఉంటుంది.డాక్యుమెంట్స్ అన్ని స్ట్రాంగ్ రూమ్ లోనే ఉన్నాయి. కేవలం బధనం చేయాలని లక్ష్మణ్ కుమార్ రకరకాల అభియోగాలు చేస్తున్నారు.లక్ష్మణ్ కుమార్ కు నిజంగానే కోర్టులపై నమ్మకం ఉంటే ఎన్నికల ఫలితాలు బయట పెట్టించాలి.రకరకాల కారణాలతో కేసును ఆపే ప్రయత్నం చేస్తున్నారు.రిజల్ట్ వెంటనే బయట పెడితే ఎవరి బలం ఏంటో బయట పడుతుంది.కోర్టులపట్ల మాకు గౌరవం ఉన్నది కాబట్టి నిజాయితీగా వ్యవహరిస్తున్నాం. లక్ష్మణ్ కుమార్ ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు మాట్లాడటం లేదు.కొత్తగా సీసీటీవీ ఫుటేజ్ కావాలంటూ లక్ష్మణ్ కుమార్ దరఖాస్తు చేసుకున్నారు.ఇప్పటికే సీసీటీవీ ఫుటేజ్ లక్ష్మణ్ కుమార్ తీసుకున్నట్లు ఆధారాలు ఉన్నాయి.సీసీటీవీ ఫుటేజ్ లేకుండా చేశారు.అధికారులు డూప్లికేట్ ఇవ్వకుండా ఒరిజినెస్ ఇచ్చారు.సీసీటీవీ ఫుటేజ్ వెంటనే హైకోర్టుకు సమర్పించాలి.ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే చట్టం తెలిస్తే తన అడ్వకేట్ ద్వారా కోర్టుకు సీసీటీవీ ఫుటేజ్ ని వెంటనే అందజేయాలి.అయన ప్రజల్లో బదనాం చేయాలని చూస్తున్నారు. నిజంగానే ఈవీఎం లో తేడా వస్తే ఫలితాలే తారుమారు అవుతాయి.నాలుగేళ్లుగా ఎన్నికల ఫలితాలు బయట పెట్టించకుండా ఎటో వెళ్లిపోయాడు.రిజల్ట్స్ ఆపే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఫలితాలు వెల్లడికి పట్టు పట్టడం లేదు.ఇప్పటికైనా దమ్మంటే వెంటనే రిజల్ట్స్ వచ్చేట్టు ప్రయత్నం చేయాలి.ఫలితాలు వస్తే ప్రజాక్షేత్రంలో అవమానాల పాలవుతామని. ప్రజల్లో పరాభవం తప్పదని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు అని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.



## మాజీ ఎంపీ పొన్నం మచ్చలేని నాయకుడు

### కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్, జూన్ 22( వాయిస్ టుడే): తెలంగాణ పోరాట యోధుడు, పదవుల కోసం పార్టీలు మారని మచ్చలేని నాయకుడు మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ పై బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి తెలంగాణ చౌక్ లో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యప్రసన్నా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత 19 రోజుల నుండి రోజు ఉత్సవాలు చేసుకుంటూ ఉన్నారని, తెలంగాణ రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీయే అని, తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ అని ఇచ్చిన మాటకు శ్రీమతి సోనియా గాంధీ కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రత్యేక భూమిక పోషించింది మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ అని, కాదని ఎవరైనా గుండెల మీద చేయి వేసుకొని చెప్పగలరా, అధికారంలో ఉండి కూడాతెలంగాణ కోసం సొంత పార్టీ నేతలను ఎదిరించిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గారు అని, అలాంటి వ్యక్తిపై బి ఆర్ ఎస్ వారు ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, తాను పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయంలో కేంద్రీయ విద్యాలయం పాస్పోర్ట్ ఆఫీస్ తిరుపతికి రైలు ఎఫ్ఎం రేడియో లాంటివి ఎన్నో తీసుకువచ్చారని, అభివృద్ధిపై చర్చకు రమ్మని మీ నాయకుల్ని అడిగితే రాక తప్పించుకొని మీ చేత మాట్లాడించడం సిగ్గుచేటు అని అన్నారు, నిజంగానే అభివృద్ధి చేస్తే చర్చకు రావడానికి ఎందుకు భయం, ఇంకో మారు ఇలాంటి పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు ఎండి తాజ్ పులి ఆంజనేయులు గౌడ్, మేనేని రోహిత్ రావు, కొరివి అరుణ్ కుమార్, అబ్దుల్ రెహమాన్, వెన్న రాజ మల్లయ్య, గడ్డం విలాస్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఏం డి చాంద్, శకుంతల, షహేన్నా నదీమ్, బోనాల శ్రీనివాస్, లింగంపల్లి బాబు, వంగల విద్యాసాగర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ భారీ ఇర్ఫాన్, జ్యోతి, ములకల కవిత, రామిడి రాజిరెడ్డి, మాలోతు మహాలక్ష్మి, దన్ను సింగ్, నాగుల సతీష్, అక్బర్, కుంభాల రాజ్ కుమార్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, నిహాల్ అహ్మద్, సిరిపురం నాగప్రసాద్, హరీష్ గౌడ్, కాంపల్లి కీర్తి కుమార్ పాల్గొన్నారు.

# దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ విన్నూత నిరసన

**రావణాసురుడు దిష్టిబొమ్మ దగ్ధం**
**దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం**
**ఇవి దశాబ్ది ఉత్సవాలు కావు దగా ఉత్సవాలు**
**రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల, జూన్ 22 (వాయిస్ టుడే) టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడిగేందుకు గురువారం వేములవాడ బ్రిడ్జి నుండి ర్యాలీగా తెలంగాణ చౌక్ లో 10 తలకాయల రావణాసురుని దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది, తదనంతరం వేములవాడ ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పాలిట దశకంఠుడుగా మారినారన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు,

కేజీ నుండి పీజీ ఉచిత నిర్బంధ విద్య,ఫీజు రియంబర్స్మెంట్, ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి,పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి,పోడు భూములకు పట్టాలు. రైతు రుణమాఫీ,12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు. మొదలైనవి ఇచ్చిన హామీలు ఏమైనాయని ప్రశ్నించారు.దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు.దశాబ్ది ఉత్సవాలు ఎందుకోసం,ఎవరికోసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దశాబ్ది




ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ నాయకులు పార్టీ ప్రచారం చేసుకుంటున్నారు.ప్రజల గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి తప్పక బుద్ధి చెప్తారని, అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెల్లి కనకయ్య, వకులాభరణం శ్రీనివాస్, చింతపంటి రామస్వామి, షేక్ ఫిరోజ్ పాషా, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, కాయితి నాగరాజు, జెడ్పిటిసి నాగం కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమరయ్య, కచ్చకాయల ఎల్లయ్య, కత్తి కనకయ్య, ఎర్రం రాజు, సోయినేని కరుణాకర్, పులి సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నవోదయలో అత్యధిక మార్కులతో సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన పాఠశాల యాజమాన్యం

వేములవాడ, జూన్ 22 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలోని కేరళ మోడల్ స్కూల్‌లో ఐదవ తరగతి పూర్తి చేసిన బి ఆద్య నవోదయ పరీక్షల్లో 100 కి 90 మార్కులు సాధించి అత్యధిక మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో గురువారం రోజున పాఠశాల కరస్పాండెంట్ సతీ - మనోజ్ కుమార్ విద్యార్థినికి మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని అత్యుత్తమ మార్కులతో నవోదయ సీటు సాధించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## వంకాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

నగునూర్: కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీదుర్గాభవానీ అమ్మవారు వంకాయల మాలలతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.



## అమరవీరుల ఆశయాలు నెరవేర్చలి

### వడాయిగూడెం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే :22 జూన్) తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు నెరవేర్చలాని వడాయిగూడెం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద జరిగిన అమరవీరుల దినోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. అమరవీరుల త్యాగాలు వృదా కావని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యాలయం అవరణలో జరిగిన సమావేశంలో అమరులకు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సంస్మరణ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమని, వార్డు సభ్యులు కల్లెం గౌడ్, బబ్బూరి సాగర్ గౌడ్, చుక్కల కమలమ్మ, కోట పోచయ్య, ఎశబోయిన లక్ష్మి, కోట స్వామిదాస్, ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరి శంకర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బబ్బూరి పోశెట్టి గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్, గుండు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ బిజెపి సంక్షేమ పథకాల కరపత్రాల పంపిణీ

### బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, జూన్ 22 (వాయిస్ టుడే) బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి నరేంద్ర మోడి తొమ్మిదేళ్ళ పాలనపై ఈ తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి, వ్యవసాయ,వాణిజ్య,రక్షణ, ఆరోగ్య , పేదలకు ఆర్థిక తోడ్పాటు లాంటి అనేక కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ అందిస్తూ ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో ప్రజలు బిజెపి కి మద్దతు గా నిలవాలని ,ఈరోజు వేములవాడ పట్టణంలో ఇంటింటికీ బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.22 దీనిలో భాగంగ ఎవరి పొలింగ్ బూతులతో వారే పాల్గొనడం జరిగింది, కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు, గడ్డమీద శ్రీనివాస్, చిలువేరి శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్, బిళ్ల కృష్ణ, గుడిసె మనోజ్, పిన్నింటి హనుమండ్లు ప్రతీ బూత్ లో బూత్ కమిటీ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.



## తెలంగాణా అమరవీరుల త్యాగాలు ఏనాటికి మరిచిపోలేనివి

**భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి**

భువనగిరి,జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ అమరవీరుల త్యాగాలు ఏనాటికి మరిచిపోలేనివని,ప్రతి ఒక్కరు వారి ఆశయాలను సిద్ధించేందుకు కృషి చేసి,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో ఆఖరిరోజైన గురువారం తెలంగాణా అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రిన్స్ చౌరస్తా లో గల అమరవీరుల స్థూపం వద్ద అమర వీరులకు భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి పూలతో నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారిని ఈ దశాబ్ది ఉత్సవాల్లో స్మరించుకోవడం సంతృప్తి కలిగిందన్నారు. ఇందులో భాగంగా కాసోజు శ్రీకాంతా చారి,కానిస్టేబుల్ కిష్టయ్య, ఇషాన్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి , యదయ్యాల ఆత్మ బలిదానాలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య కారణమన్నారు. వారికి చిహ్నంగా నేడు హైదరాబాద్ లో సీఎం కేసీఆర్ ప్రారంభించే అమరజ్యోతి తెలంగాణ అమరుల స్మారకం నిర్మించడం వారికిచ్చే గొప్ప నివాళులు అని వారన్నారు.



## ప్రజా సంక్షేమమే ఆయన ధ్యేయం ప్రజా అభివృద్ధి ఆయన ఆశయం

**జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి**

భువనగిరి,జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):– రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలంగాణ రాష్ట్రం పట్ల ఒక విజన్ ఉందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారని, అమరుల ఆశయాలను సాధిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నాడు జిల్లా పరిషత్ కార్యాలయములో అమరుల సంస్మరణ దినోత్సం నిర్వహించడం జరిగింది.ముందుగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరుల ఆత్మకు శాంతి కలిగేలా కార్యక్రమంలో రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పిస్తూ చేపట్టిన తీర్మాణాన్ని సభ్యులందరూ ఆమోదించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక విజన్ తో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నడిపిస్తున్నారని, అమరుల ఆశయాలను సాధిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి స్థానిక సంస్థలను బలోపేతం చేశారని, ఐదు వందల జనాభా దాటిన తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చారని, జిల్లాలో కొత్తగా రెండు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ పంచాయితీలలో ట్రాక్టర్, ట్రాలీల ఏర్పాటుతో, నర్సరీల నిర్వహణ, పరిశుభ్రం, పచ్చదనం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి గ్రామ సీమలను అభివృద్ధి చేస్తున్నారని, జిల్లాలో 4 కోట్ల 81 లక్షల మొక్కలు నాటడం జరిగిందని, 90 శాతం మొక్కలు బ్రతికాయని అన్నారు. తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని గౌరవించడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టరు పమేలా సత్పధి మాట్లాడుతూ, తెలంగాణ అమరవీరుల కుటుంబాలను సన్మానించుకుంటున్నామని, ఈరోజు హైదరాబాదులో తెలంగాణ అమరుల కుటుంబాలను సన్మానించుకోవడం జరుగుతున్నదని, వారిలో మన జిల్లా అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి ఒకరని, తెలంగాణ సంస్కృతి బాగుందని, అందరు కలిసికట్టుగా వుండే రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. గత 90 ఏళ్లలో సాధించలేనిది గత తొమ్మిదేళ్లలో తెలంగాణలో అభివృద్ధి సాధ్యమైందని, ప్రజల ఆకాక్షల మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు కష్టపడుతున్నారని అన్నారు. 2015 సంవత్సరంలో నేను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడ్డానని, నేను తెలంగాణకు కేటాయించబడిన మొదటి ఐఎఎస్ అధికారినని, నేను మూడు నెలల్లో తెలుగు నేర్చుకొన్నానని, నేను తెలంగాణవాసినని గర్వంగా చెప్పగలనని అన్నారు. మన పనితీరు వలన అమరుల ఆశయాలను చిత్తశుద్ధితో, మన పనితో సాధిస్తామని, అదే మనం వారికిచ్చే గౌరవమని అన్నారు.

## తెలంగాణ సాధనలో అమరులైన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారు

**జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి**



భువనగిరి,జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ సాధనలో అమరులైన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి గౌరవించి ఆదుకున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు.గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో అమరుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. తొలుత కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆత్మలకు శాంతి కలిగేలా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా సన్మానించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో దశలలో ఉద్యమాలు జరిగాయని, రాష్ట్ర సాధనలో ఎందరో అమరులయ్యారని, తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న తరువాత ముఖ్యమంత్రి అమరుల కుటుంబాలను ఆదుకుని గౌరవించారని అన్నారు. జిల్లాకు చెందిన 33 అమరుల కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని అన్నారు. మరలి దశ తెలంగాణ ఉద్యమంలో కాసోజు శ్రీకాంతా చారిది మొదటి త్యాగమని, మన జిల్లాకు చెందిన వారని అన్నారు.ఈరోజు ముఖ్యమంత్రి హైదరాబాదులో అమరుల కుటుంబాలను సన్మానిస్తున్నారని, వారిలో శ్రీకాంతా చారి తల్లి గారిని కూడా సన్మానించుకుంటున్నట్లు తెలిపారు.

# జిల్లాలో దశాబ్ది వేడుకలు గ్రాండ్ సక్సెస్

**పండుగలా జరిగిన దశాబ్ది ఉత్సవ సంబురం**

**ప్రజా ప్రతినిధులు, ప్రజలకు కలెక్టర్ కృతజ్ఞతలు**

**ఐటీ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్**



రాజన్న సిరిసిల్ల,జూన్ 22 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లాలో 21 రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది గ్రాండ్ సక్సెస్ అయ్యాయి.9 ఏళ్లు పూర్తిచేసుకుని పదో వసంతంలోకి తెలంగాణ అడుగుపెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఆధ్వర్యంలో 21 రోజులపాటు ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈనెల 2వ తేదీన సిరిసిల్ల పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద మంత్రి కే తారకరామారావు అమరవీరులకు నివాళులు, అర్పించిన అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం వేడుకలను ప్రారంభించారు. అప్పటి నుంచి వేడుకలు ఈనెల 22 వరకు ఒక్కో నేపథ్యంతో ఘనంగా జరిగాయి. మంత్రి కే తారకరామారావు మార్గదర్శనం, దిశా నిర్దేశం మేరకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో క్షేత్ర స్థాయిలో వేడుకలు జయప్రదం చేసేందుకు సూక్ష్మస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేశారు.గ్రామ, మండల, నియోజకవర్గ,జిల్లా స్థాయి వరకు కార్యక్రమాల లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చూసారు.ఫలితంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వేడుకల సంబరం అంబురాన్నింటింది.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు, జిల్లా ప్రగతి ప్రస్థానాన్ని చాటి చెప్పేలా ఏర్పాటుచేసిన చాయ చిత్ర ప్రదర్శన, వీడియో డాక్యుమెంటరీలు జిల్లాలో జరిగిన అభివృద్ధిని ప్రజల కళ్ళ ముందు ఉంచాయి. మంత్రి మార్గదర్శనం, ప్రజా ప్రతినిధులు , ప్రజల భాగస్వామ్యం వల్లే వేడుకలు విజయవంతం,జిల్లా కలెక్టర్,మంత్రి కే తారకరామారావు ప్రజా ప్రతినిధుల అధికారుల సహకారం ప్రజల భాగస్వామ్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతమయ్యాయని, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వేడుకలు విజయవంతం అయ్యేందుకు మార్గదర్శనం చేసిన మంత్రి కేటిఆర్,సహకరించిన ప్రజా ప్రతినిధులు, ప్రజలకు కలెక్టర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మూలం

**అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి**

**అమరవీరుల జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం**

**రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్, జూన్ 22( వాయిస్ టుడే): అమరవీరుల ప్రాణ త్యాగాలు తెలంగాణ ఏర్పాటులో ముఖ్య భూమిక వహించాయని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య తమ విలువైన ప్రాణాలను అర్పించారని, అమరవీరుల త్యాగాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలం అన్నారు. అమరుల త్యాగాలను వెలకట్టలేమని అన్నారు.అమరవీరుల కుటుంబాలను సీఎం కేసీఆర్ అక్కున చేర్చుకున్నారు. పోలీస్ కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచామని తెలిపారు. ఆయన బిడ్డ ప్రస్తుతం డాక్టర్ గా పనిచేస్తుందన్నారు. అమరవీరుల త్యాగాలను మరిచిపోము ఎప్పటికీ స్మరించుకుంటాం అన్నారు. జనవరి26, జూన్2న ఆగస్టు 15, అమరవీరులను స్మరించుకుంటున్నామని అమరుల త్యాగాలే నానా అభివృద్ధికి మూలమని అన్నారు. సమైక్య పాలకులు మన గోదావరి నీటిని మన బొగ్గును దోచుకున్నారని, గోదారి తెలంగాణలో ప్రవహించనంత దూరం ఎక్కడ కూడా ఆగకుండా పరుగులు తీసేదని,

మనకి గోదావరి నది ఉన్న,ఎన్టీపీసీ ప్లాంట్ ఉన్న సాగునీటి, కరెంటు ఇబ్బందులు తప్పలేదన్నారు. గతంలో సరియైన అవకాశాలు లేక యువత దుబాయ్ బొంబాయి చేసేవారని, వలసలు ఎక్కువగా ఉండేవని అన్నారు. పవర్, క్రాప్ హాలిడే ఇచ్చేవారన్నారు. ఇప్పుడు స్వయం పాలనలో గోదావరి నది పై కాళేశ్వరం వద్ద ప్రాజెక్టును కట్టి సాగునీటి ఇబ్బందులు తీర్చిన ఘనత సీఎం కేసీఆర్ దని మన బొగ్గు మనకు రావడంతో కరెంటు ఇబ్బందులు లేకుండా పోయాయి. అమరవీరుల కుటుంబాలను ఆక్కున చేర్చుకొనే తీర్మానం నకు సభ్యులు సంపూర్ణ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా31 మంది అమరుల కుటుంబ సభ్యులకు మంత్రి సన్మానించారు. అనంతరం జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు మంత్రి సన్మానించారు.

ముందుగా అమరవీరుల జ్ఞాపకార్థం 2 నిమిషాలు మౌనం పాటించారు.జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ అమరుల త్యాగం వల్లనే తెలంగాణ సాధించుకున్నామని వారి త్యాగఫలమే తెలంగాణ అభివృద్ధికి మూలం అన్నారు. అమరులను స్మరించుకునేందుకు ఈరోజు విశేష సమావేశం జిల్లా పరిషత్, మున్సిపల్ గ్రామపంచాయతీ లలో ఏర్పాటుచేసి ప్రత్యేక తీర్మానం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులందరికీ సెల్యూట్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, సిపి సుబ్బారాయుడు, జడ్పీ సీఈవో ప్రియాంక నగర మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల వల్లే నేటి తెలంగాణా

**అమరవీరులకు ఘన నివాళి**

**అమరులకు అంకితం చేసిన దినం**

**ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు**



వేములవాడ, జూన్ 22 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర సాధనకు పునాదులు నా వెనుక ఉన్నటువంటి ఈ అమర వీరుల స్థూపం అంటే ఈ ఆమరుల త్యాగం లేనిదే తెలంగాణ ఉండేది కాదు మరి తెలంగాణ లేని దశాబ్ద ఉత్సవాల అవసరం కూడా ఉండేది కాదు అంటే అంత గొప్ప త్యాగం చేసి ఈ త్యాగాలు అన్నిటిని కూడా ప్రో.జయశంకర్ సార్ చాలామంది మరి తెలంగాణ ఉద్యమ నేతలు కేసీఆర్ నాయకత్వంలో పోరాటం నడిపి మన రాష్ట్రాన్ని సాధించుకొన్నామని అన్నారు. ఈ రాష్ట్రం ఒక 60 సంవత్సరాల పోరాటం తర్వాత మనకు వచ్చింది ఎప్పుడైతే నిజాం నియంత పాలన పోయిందో 1948లో సెప్టెంబర్ 17 నాడు ఆ తర్వాత మనం స్వేచ్ఛగా హైదరాబాద్ సంస్థానంగా ఉంటుందని అనుకున్నాం. కానీ కేంద్ర ప్రభుత్వం వారు మన అప్పటి తెలంగాణను మద్రాసు నుంచి బయటకు వచ్చినటువంటి ఆంధ్రతో విలీనం చేసిందన్నారు. మనం 60 సంవత్సరాల పాటు అక్కడున్నటువంటి ఆంధ్ర వలస పాలన కింద నలిగిపోయినటువంటి విషయం ప్రజలందరూ గ్రామ గ్రామాన వేములవాడలో ప్రతి ఒక్క పౌరుడు కూడా ఇంటిముందటకు వచ్చి సకల జనుల సమ్మెలో వంట వార్పు చేసామని నిరాహార దీక్షలు చేసామని అందరికంటే గొప్ప త్యాగాలు చేసిన వాళ్ళని ఇవాళ ప్రాణాలు అర్పించిన వాళ్లకు మనం నివాళులర్పించుకుంటున్నానిఅన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో పోరాటల గడ్డమీద వెలసినటువంటి రాష్ట్రం మీకు తెలవాలి. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్ల బడ్జెట్లో అన్ని రకాల అభివృద్ధి చెందినటువంటి రాష్ట్రంలో మీరందరూ కూడా అభివృద్ధి చెందుతూ మీ అందరి కూడా స్వేచ్ఛగా ముందుకు పోయేటువంటి పరిస్థితి వచ్చిందంటే అది అమరుల త్యాగ ఫలం నాటి ఉద్యమ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేసిన పోరాటం మాత్రమే అని అన్నారు.ఒకప్పుడు ఎండాకాలం లో త్రాగుదామంటే మంచినీళ్లు దొరకని పరిస్థితు ఉండే కానీ ఇప్పుడు వేములవాడ పట్టణంలో తొమ్మిది వేల కుటుంబాలకు మనం మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు ఇచ్చుకుంటున్నామని అలాగే గుడి చెరువును మిషన్ కాకతీయ ద్వారా పూర్తిగా పూడికలు చేసి మధ్య మానేరు జలాశయం నుంచి లిఫ్ట్ పెట్టి గత నాలుగు సంవత్సరాలుగా గుడి చెరువు ఎండిపోతలేదు అలాగే తెలంగాణ వచ్చిన తర్వాత 600 గురుకుల పాఠశాలలు పెట్టి ఒక్కొక్క అబ్బాయి అమ్మాయి మీద 1లక్ష 15 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు.2014లో తెలంగాణ రాకముందు తెలంగాణలో సగటు ఆదాయము 1,17,000 ఉంటే ఇవాళ 3లక్షల 17వేల రూపాయలకు పెరిగింది అంటే నిజంగా కూడా అది తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి అభివృద్ధి అని జరిగిందా లేదా అన్న విషయాన్ని విద్యార్థులు కూడా గూగుల్లో చూడాలి మీరు కూడా తప్పకుండా తెలుసుకోవాలని పిల్లలు ఎందుకంటే మీరే భవిష్యత్తు తెలంగాణలో ఇంకా గొప్పగా తీర్చిదిద్దేది మీరే కాబట్టి మీ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు మీ అందరికీ ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కమిషనర్ అన్వేశ్, పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు, గోస్కుల రవి, మల్యాల దేవయ్య, కౌన్సిలర్లు మారం కుమార్, జడల లక్ష్మి, జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, యాచమనేని శ్రీనివాసరావు, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, బింగి మహేష్ గోలి మహేష్, కో ఆప్షన్ సభ్యులు బాబున్, నాయకులు పొలస నరేందర్, రామతీర్థపు రాజు , గడ్డం హనుమాన్లు, సుధాకర్ రావు, గూడూరి మధు, భాస్కర్ రావు, వెంగల శ్రీకాంత్, నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, కొండ కనకయ్య, సలీం, ఆరే సత్యనారాయణ, పెంట బాబు, దమ్మ భాస్కర్, టైలర్ శ్రీనివాస్, కృష్ణ మూర్తి, పీర్ మహమ్మద్ ఉన్నారు.

# అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారులకు సన్మానం

వరంగల్ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించి,అమరుల కుటుంబాలను,ఉద్యమకారులులను సన్మానించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్,శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,ఆరూరి రమేష్,నన్నపునేని నరేందర్,జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి,,జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య,కూడా చైర్మన్, GWMC కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.




# అమరవీరులను గుర్తుంచుకొని వారి కుటుంబాలకు ఆదుకోవాలి

### శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత విజయ లక్ష్మి




చేవెళ్ల.. జూన్ 22 (వాయిస్టుడే): తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరవీరులను గుర్తుంచుకొని వారి కుటుంబాలకు ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని శంకర్ పల్లి మున్సిపల్ చైర్మన్ సాత విజయ లక్ష్మి అన్నారు . తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్కరణ దినోత్సవ సమావేశంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు మౌనం పాటించి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మార్చుకునేందుకు ప్రతి ఒక్కరు చేసినప్పుడే అమరులకు మనం నిజమైన నివాళి ఇచ్చినట్లు అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్పర్సన్ విజయలక్ష్మి ,ముస్పల్ కమిషనర్ జానేశ్వర్,కౌన్సిలర్ చెంద్రమౌలి తదితరులు పాల్గొన్నారు.




# పట్టుదలతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

### చిగురుమామిడిలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మధుసూదన్ రెడ్డికి ఆత్మీయ అభినందన సభ

చిగురుమామిడి :పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, పేద రైతు కుటుంబంలో పుట్టిన అన్నాడి మధుసూదన్ రెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లే గ్రామానికి చెందిన అన్నాడి మధుసూదన్ రెడ్డి సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్ లో ఆల్ ఇండియాలో 51వ ర్యాంక్ సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని డార్విన్ పాఠశాలలో గురువారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన అభినందన సభను పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ వినీత రెడ్డి మాట్లాడుతూ ఎంతో కష్టపడి లక్ష్యానికి అనుగుణంగా ర్యాంకు సాధించిన అన్నాడి మధుసూదన్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.మధుసూదన్ రెడ్డి భవిష్యత్తులో మారేంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.రెడ్డిలు సామాజిక,రాజకీయ, ఆర్థిక సేవా రంగాల్లో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం మధుసూదన్ రెడ్డిని శాలువాలు కప్పి పూలబోకెతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి,సర్పంచ్ పీచు లీల,ఎంపీటీసీ సభ్యులు మంకు స్వప్న శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,ఉపసర్పంచులు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,ఒంటెల కిషన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, రెడ్డి కుల బంధువులు అన్నాడి ఎల్లారెడ్డి, కల్వల రాజేశ్వర్ రెడ్డి,కంది రాజశేఖర్ రెడ్డి,కాల్వల సంపత్ రెడ్డి, తాడ శ్రీనివాస్ రెడ్డి, నాగెల్లి రాజిరెడ్డి,కాంతాల మహిపాల్ రెడ్డి,రొంటాల ఉమామహేశ్వర్ రెడ్డి, గిట్ల తిరుపతిరెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,సంపత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 37వ ఒలంపిక్ డే రన్
# యాదాద్రి భువనగిరి జిల్లా ఒలంపిక్ క్రీడలు ప్రారంభం

భువనగిరి, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి పట్టణంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద 37వ ఒలంపిక్ డే రన్ క్రీడాజ్యోతిని భువనగిరి శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి వెలిగించి ప్రారంభించారు. బోనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర రావు ఒలంపిక్ డే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన న్యాయమూర్తి జిల్లా మారుతి దేవి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్‌గారు, సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ ఏ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య,ధనంజయడి వై ఎస్ ఓ యాదాద్రి జిల్లా, డాక్టర్ కే స్టాలిన్ బాబు ఎస్ జి ఎఫ్ ఐ కార్యదర్శి, యాదాద్రి భువనగిరి జిల్లా ఒలంపిక్ కమిటీ చైర్మన్ నాగారం అంజయ్య, కన్వీనర్ నాతి కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో 450 మంది క్రీడాకారులు, క్రీడాభిమానులతో ఒలంపిక్‌ను ఘనంగా నిర్వహించారు. పొన్నగాని కృష్ణమూర్తి గౌడ్ పేట టిఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా




న్యాయవాదులు ఏజీపీ బొబ్బల కేశవరెడ్డి ప్రమోద్ లాయర్, 20 మంది న్యాయవాదులు పాల్గొన్నారు. పూల నాగయ్య కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి, అధ్యక్షులు త్రోబాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పూర్ణచంద్ర రాజు, ప్రధాన కార్యదర్శి యాదయ్య, శాంతి ట్రాక్ క్లబ్బు ప్రధాన కార్యదర్శి పాండు రంగా , జూడో అసోసియేషన్ కార్యదర్శి ఫర్ వేజ్, టైక్వాండో కార్యదర్శి శ్రీకాంత్, టెన్నికేట్ కార్యదర్శి నరసింహ, హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కేశ నాగులు, ప్రైవేట్ పేట్ అసోసియేషన్ అధ్యక్షులు బీబీనగర్ లక్ష్మయ్య , ఓవైసీ ఖాద్రి హాకీ అకాడమీ ప్రధాన కార్యదర్శి, సైకిల్ పోలో అసోసియేట్ కార్యదర్శి స్వామిరాజ్ ,ఏ మల్లేష్ అధ్యక్షులు టీజీ పేతా యాదాద్రి జిల్లా,జి మధుసూదన్ ఉపాధ్యక్షులు పేతా టీస్ కార్యక్రమంలో భాగస్వాములైన నాగారం సూరజ్ ,నీరజ్ నమశ్శి లు పాల్గొన్నారు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు స్థానిక పీడి బాలకృష్ణ , దశరథ ,నాతి మల్లేష్ జోసెఫ్ చంద్రశేఖర్ రవిచందర్ , బి సుజాత, బి జ్ఞానేశ్వరి, డాక్టర్. మంజుల,ఇంద్ర ప్రియ, ప్రైవేటు వ్యాయామ విద్య విద్య ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీశైలం, ఐలయ్య, శ్రీనివాస్, మొదలగువారు పాల్గొన్నారు, మొదలగు పాల్గొన్నారు,నాగారం అంజయ్య చైర్మన్,నాతి కృష్ణమూర్తి కన్వీనర్ ఒలంపిక్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా వారు తెలిపారు.

# గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలు సవరించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

సూర్యాపేట: జూన్ 22(వాయిస్ టుడే) గృహలక్ష్మి పథకం పేరిట ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు కంటి తుడుపు చర్యగా ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు . గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గృహ కార్మిక యూనియన్ జిల్లా కార్యాలయంలో జరిగిన గృహ కార్మికుల జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా లక్షలాదిమంది పేద ప్రజలు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం తీసుకువచ్చిన మార్గదర్శకాలు వాస్తవానికి దగ్గరగా లేవని వాస్తవాలు పరిశీలించి మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది పేద ప్రజలు ఇంటి కోసం ఎదురు చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి




నియోజకవర్గానికి కేవలం 3000 ఇల్లు మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు. ఈ ఇండ్లు అవి ఏ మూలకు సరిపోవని గ్రామానికి రెండు, మూడు ఇండ్ల కంటే ఎక్కువ వచ్చే పరిస్థితి లేదని ఇల్లు కావాలని ఈ రాష్ట్రంలో ఒక లక్షలాది మంది ప్రజలు అడుగుతుంటే ప్రభుత్వం పదుల సంఖ్యలో ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగిన ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి ఇంటి నిర్మాణానికి కేవలం 3 లక్షల రూపాయలు ఇస్తామనడం సరికాదని అవి ఇంటి నిర్మాణానికి ఏ మాత్రం సరిపోవు అన్నారు. పెరిగిన లేబర్ ఖర్చులు, స్టీల్, సిమెంటు గృహ వినియోగ పనిముట్లు వస్తువుల ధరలు ఆకాశాన్ని ఉంటాయని ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి సరిపోవు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి కేంద్రం 10 లక్షలు ఇంటి నిర్మాణానికి విచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రాష్ట్రంలో లక్షలాదిగా గృహ కార్మికులు ఉన్నారని వారికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గృహ కార్మిక యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ అనసూర్య, నాయకురాలు అరుణ ,కవిత, వెంకటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కాలేజీని సందర్శించిన ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్

అశ్వాపురం, జూన్ 22.(వాయిస్ టుడే న్యూస్ )భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మణుగూరు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు గురువారం సందర్శించారు. కళాశాలలోని సమస్యలను స్వయంగా పరిశీలించారు. కళాశాలలో స్కావెంజర్, అటెండర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉండటం తెలిసి ఆశ్చర్యపోయారు. కళాశాలలో 250 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ డ్రింకింగ్ వాటర్ సౌకర్యం లేదని ప్రిన్సిపల్ నల్లగట్ల సత్య ప్రకాష్ మెజిస్ట్రేట్ దృష్టికి తీసుకెళ్లారు. మణుగూరుజ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు కళాశాలలోని సమస్యలను స్వయంగా చూసి తెలుసుకున్నారు. విద్యార్థులు కోసం నిర్వహిస్తున్న కంప్యూటర్ కోర్సు, స్పోకెన్ ఇంగ్లీష్, ఎంసెట్ వంటి విషయాలను తెలుసుకుని ఈ సందర్భంగా అభినందించారు.



# దశాబ్ది పేరుతో దగా చేస్తున్న కేసిఆర్ నిరంకుశ పాలన స్వస్తి పలకండి.. కాంగ్రెస్కు చేయూతనివ్వండి

### – మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరి,జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలనుసారం దశాబ్ది దగా ఉత్సవాలతో కెసిఆర్ ప్రభుత్వం గత 20 రోజుల నుండి పేద ప్రజలు సొమ్మును బిఆర్ఎస్ పార్టీ ప్రచార వారోత్సవాలుగా జరుపుకోవడాన్ని నిరసిస్తూ భువనగిరి ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేసి ఆర్డిఓ కార్యాలయం నుండి తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు నిరసన ర్యాలీ చేపట్టి అమరవీరుల స్తూపం ముందు కేసీఆర్ 10 తలల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ అమరుల త్యాగాలతో 1200 మంది విద్యార్థుల బలిదానాలను చూసి చలించిపోయి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే ఆమె ఆకాంక్షకు వ్యతిరేకంగా నీళ్లు నిధులు నియామకాలు పేరుమీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కేవలం కేసీఆర్ కుటుంబానికి బంగారు తెలంగాణగా మారిపోయి 30% కమిషన్లకు కక్కుర్తి పడి కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ మీగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది పూర్తి కాకుండా దశాబ్ది ఉత్సవాల పేరుమీద ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం శుభ కాదని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు గోదా రాహుల్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ మదర్ పాష బబ్లు కౌన్సిలర్లు ఈరపాక నరసింహ పడిగెల రేణుక ప్రదీప్ వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి వీరవెల్లి సర్పంచ్ తంగళ్ళపల్లి కల్పన శ్రీనివాస చారి వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి దేవరకొండ నరసింహ చారి మైలారం వెంకటేష్ సిరికొండ శివకుమార్ గుమ్మడిల్లి రమేష్ బాబా అమనత్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ ముత్యాల మనోజ్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్ మండల కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్బర్ పేట భూంపల్లి మండలం ఫిషర్మేన్ అధ్యక్షునిగా అన్న బోయిన చంద్రశేఖర్ నియామకం

దుబ్బాక (వాయిస్ టుడే జూన్): 22, సిద్దిపేట జిల్లా అక్బర్పేట్ భూ%శీ%పల్లి బేగంపేట గ్రామానికి చెందిన అన్నబోయిన చంద్రశేఖర్ గారికి ఫిషర్ మాన్ మండల ప్రెసిడెంట్ గా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ఆధ్వర్యంలో నియమక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మహిళా నాయకురాలు సుమలత, అశోక్, పంజా మహేందర్, ముమ్మా గౌడ్, నర్సింలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాజుల రమేష్, చందు గ్రామ అధ్యక్షుడు, వేల్పుల యాదగిరి ముదిరాజ్, వర్ల ప్రభాకర్ హబీదు ,తిప్పన బోయిన స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

చేవెళ్ల, జూన్ 22 (వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా హిమాయత్ నగర్‌లో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ముఖ్య అతిథిగా విచ్చేశారు.. ఈ సందర్భంగా ఆయన పలువురు సీనియర్ కార్యకర్తలు ఎక్స్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, కోలన్ ప్రతాప్ రెడ్డి ,కో కన్వీనర్ సింగపురం రమేష్ రాములు గౌడ్ , కంజలర్ర ప్రకాష్ శంకర్పల్లి వెంకట కృష్ణ పంతులు, సింగపూర ఆగం రెడ్డీ, వెంకటయ్య, గోపాల్ రెడ్డి తదితర సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. దేశంలో ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నిర్వహిస్తుందని, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా బిజెపి ముందడుగు వేస్తుందని తెలిపారు .బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం 23 జూన్ 2023

# కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



బాలానగర్: జూన్ 22(వాయిస్ టుడే) తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై దశాబ్ది ఉత్సవాల దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నిరంకుశ వైఖరితో దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారని, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీ, నిరుద్యోగ భృతి, ఇంటింటికో ఉద్యోగం, దళిత బంధు, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, ఫీజు రేయంబర్సుమెంట్, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య, ముస్లింలకు పన్నెండు శాతం రిజర్వేషన్, పోడు భూముల పట్టాల పంపిణీ వంటి ఇచ్చిన హామీలు అమలులో విఫలమైందని, వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో అహల్యకు వినతి పత్రాన్ని అందజేసి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, ఫతే నగర్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, క్రిష్ణా రాజపుత్, బండారి నవీన్ గౌడ్, తూము వేణు, నల్లోల రాజేందర్, బాలానగర్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ మట్టే ప్రసన్న కుమార్, నరసింహ యాదవ్, శామ్యూల్, హేమంత్, మహేందర్, రిషీ యాదవ్, ప్రదీప్ సింగ్ సిద్ధూ, నయీమ్, జహంగీర్, పాండు, శేఖర్ గౌడ్, అక్బర్, ఉదయ్, మొయిజ్, కిరణ్ గౌడ్, అరుణ్ పిళ్ళై, చంద్ర శేఖర్, హమీద్, ఇమ్రాన్, శేఖర్ గజానంద్, డి. కుమార్, మహేష్, భరత్, పల్లపు వేణు, ముకేందర్, చంటి సింగ్, వినోద్ నాయుడు, అరుణ్ గౌడ్, చిటుకోరు క్రిష్ణ, శ్రీను, ఉదయ్, ఏ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, బాలానగర్, మూసాపేట, బేగంపేట, ఫతేనగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రేణుక, జోజోమ్మ, రాధ, జ్యోతి, మహిళా కార్యకర్తలు విజయ, నిర్మల, లతా, విజయ లక్ష్మి, రోజా, కృష్ణవేణి మరియు ఎన్ఎస్‌యుఐ నాయకులు, అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన ఎంపీ రవిచంద్ర

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మహోద్యమం సందర్భంగా ప్రాణాలర్పించిన అమరవీరులకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదురుగా ప్రభుత్వం నిర్మించిన అమరవీరుల స్మృతి కేంద్రం,అమరజ్యోతిని రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభ సభ్యురాలు మాలోతు కవిత,ప్రముఖ కవి, గాయకుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు తాతా మధు,కసిరెడ్డి నారాయణ రెడ్డిలతో కలిసి హాజరై అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వారి దివ్య స్మృతికి రవిచంద్ర నివాళులర్పించారు.



## జనసంద్రమైన కర్ధనూర్ రహదారి, ముఖ్యమంత్రి నియోజకవర్గానికి వరాల జల్లు

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు(వాయిస్ టుడే న్యూస్): కొల్లూరు టు బిహెచ్కె ప్రారంభానికి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నీ, మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఆప్యాయంగా నీలం మధు ముదిరాజ్ ను పలుకరించారు. పార్టీలో బాగా పనిచేస్తున్నావు ఇంకా సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని నీకు నేనున్నానంటూ ముఖ్యమంత్రి భరోసా కల్పించారు,అనంతరం కొడంగల్ రైల్వే కోచ్ ప్రారంభానికి వెళుతున్న వాహనాలపై ఎన్ఎంఆర్ యువసేన పూల వర్షం కురిపించారు వస్తున్నప్పుడు కూడా పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ ని మూడోసారి అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మనందరం బీఆర్ఎస్ వెంటే ఉండాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరిన్ని కార్యక్రమాలు ఎన్ ఎం ఆర్ యువసేనతో చేపట్టదల్చామని ఆయన తెలిపారు. మీరందరూ నా వెంటే ఉంటే మరిన్ని విజయాలు సాధిస్తానని ఆయన చెప్పారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, %చీవీ=% యువసేన సభ్యులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు

కూకట్ పల్లిబీజూన్ 22(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గురువారం మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు పగుడాల బాబురావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘించకుండా నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చెన్నారెడ్డి, ఈఈ సత్యనారాయణ, డిఈ ఆనంద్, ఎఈ శ్రీనివాస్, ఖదీర్, ఎండి రషీద్, సుశీల్, భాస్కర్ రావు, శారద తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రుణాలు గడువు పెంచాలి

### బీసీ ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మజ్జిగ బలరాం కురుమ



బోడుప్పల్, జూన్ 22 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులవృత్తిదారులకు ప్రభుత్వం రు. లక్ష ఆర్థిక సహాయం అందించాలనే విషయం అందరికీ తెలిసిందే కానీ కొన్ని వృత్తుల కే పరిమితం కాగా అది కూడా ఈ నెల ఇరవై యోవా తారీకు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి అందించనున్నట్లు గడువు పొడగించేది లేదని మంత్రి గంగుల కమలాకర్ చెప్పడం జరిగింది. ఇందుకుగాను బీసీ ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మజ్జిగ బలరాం కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ రుణాల గడువు ఈనెల ముప్పయి వరకు పెంచే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అదేవిధంగా గౌడ, పద్మశాలి, ముదిరాజ్, మున్నూరు కాపు, కురుమ యాదవ కులాలకు ఈ స్కీమును వర్తింపజేయాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అమరుడైన రాజారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి, జూన్ 22(వాయిస్ టుడే) దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కేపిహెచ్బి కాలనీలో అమరుడైన రాజారెడ్డి కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, డీసీ రవికుమార్, కోఆర్డినేటర్ సతీష్ అరోరా పరామర్శించారు ఈ సందర్భంగా రాజారెడ్డి భార్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం 2012 మిలియన్ మార్చ్ లో మరణించిన రాజారెడ్డి తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఏలాంటి కష్టం వచ్చినా రాజారెడ్డి కుటుంబానికి తాము అండగా నిలుస్తామని భరాసా ఇచ్చారు.



## దశాబ్ది దగా" కార్యక్రమంలో కేసీఆర్ దిష్టి బొమ్మ దహనంలో పాల్గొన్న ఉప్పల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియమ్మ.. రాష్ట్రాన్ని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ పదేళ్ళలో ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని,కేసీఆర్ కుటుంబానికి తప్ప ప్రజలకు ఏమి లాభం జరుగలేదని,కేసీఆర్ పాలనలో ఆయన కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు "దశాబ్ది దగా" పేరుతో ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్ లో గురువారం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరమేశ్వర్ రెడ్డి గారు విచ్చేసి మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం, అధికారుల సమయాన్ని వృధా చేయడం తప్ప కొత్తగా ఏం చేయడం లేదన్నారు. ఏ డిమాండ్ల కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందో స్వరాష్ట్రంలో ఆ ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. పదేళ్ళుగా సీఎం కేసీఆర్ అందమైన అబద్దాలు ఆడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటూ ప్రజలను మోసం చేస్తుండని దుయ్యబట్టారు.



## అమరవీరుల స్మారక స్థూపం ప్రారంభోత్సవానికి బైక్ ర్యాలీతో వెళ్లిన నాయకులు, కార్యకర్తలు

కూకట్‌పల్లి: జూన్ 22(వాయిస్ టుడే) తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా డా. బి. ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ ఎదురుగా నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నం గురువారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభం కానున్న సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ప్రారంభోత్సవానికి బయలుదేరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి. హెచ్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తిరుపతి మరియు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గన్ పార్కు వద్ద నిరసన




కూకట్‌పల్లి, జూన్22(వాయిస్ టుడే) అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు విమలక్క, మోహన్ బైరాగి, తదితరుల తో పాటు 152మంది ములుగు పోలీసులు బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,ఊపా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తు అసెంబ్లీ ఎదుట ఉన్న గన్ పార్కు అమరవీరుల స్థూపం దగ్గర అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి),ఎఐఎఫ్టియు ప్రజా సంఘాలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు..ప్రజా పక్షం వహించే వారిపై, ప్రశ్నించే గొంతుల పై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమైన చర్య అని, ములుగు కుట్ర కేసును బేషరతుగా వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రొఫసర్ లక్ష్మీ,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు విమలక్క, రమేష్, రాకేష్,హఫీజ్, మహిళా సంఘం నాయకులు పద్మ, లక్ష్మీ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ గోకుల్ నగర్‌లో యథేచ్ఛగా డబల్ రిజిస్ట్రేషన్లు

### మున్సిపల్ కనుసందాల్లో ఇంటి నిర్మాణాలు పట్టించుకోని కాప్రా మున్సిపల్ (ఏ సి పి ) శ్రీధర్ ప్రసాద్



మల్లాపూర్, గోకుల్ నగర్ జూన్ 22 (వాయిస్ టుడే) : కాప్రా మున్సిపల్ పరిధిలోని మల్లాపూర్ గోకుల్ నగర్ సర్వేనెంబర్ తొంబై ఆరు, తొంబై ఏడు, తొంబై ఏనామీది ప్లాట్ నెంబర్ రెండు వందల ముప్పయీ నాలుగు వార్డ్ నెంబర్ మూడు బ్లక్ నెంబర్ పదమూడు లో గల గత సంవత్సరం రెండు వేల ఇరవై రెండు లో జంపన్న రమావతి వైఫ్ ఆఫ్ సూర్యనారాయణ రాజు నుండి వేముల శ్రీనాథ్ గౌడ్ సన్నాఫ్ వేముల కృష్ణ గౌడ్ కి నూట యాభై గజాల ఓపెన్ ప్లాట్ ను అక్షరాల పన్నెండు లక్షల అరువై వేల రూపాయలకు వేముల శ్రీనాథ్ గౌడ్ కు విక్రయించడం జరిగింది. ఇట్టి స్థలాన్ని బోడుప్పల్ మేయర్ మేనల్లుడు అగు సుడి సుధాకర్ రెడ్డి వనజా రెడ్డిలు మేయర్ సామల బుచ్చిరెడ్డి అల్లుడిని నన్నెవ్వరు ఏమిచేయాలేరనే దిమతో సెకండ్ డాక్యుమెంట్స్ సృష్టించి బోడుప్పల్ లో ఉంటున్న నాగరాణి వైఫ్ ఆఫ్ రాజకుమార్ కు అప్పగించి కాప్రా మున్సిపల్ కు ఫేక్ డాక్యుమెంట్స్ ఇచ్చి ఇంటి పర్మిషన్ తెచ్చుకొని యదేచ్ఛగా గ్రౌండ్ ఫ్లోర్ ఇంటి నిర్మాణం చేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాలనీవాసులు ప్రెసిడెంట్ అగు మల్కాయ వేముల శ్రీనాథ్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో గత కొంతకాలంగా జాగా విషయంలో ఇరువురి మధ్య గొడవలు అవుతుండడంతో శ్రీనాథ్ గౌడ్ కోర్టు నుండి స్టే ఆర్డర్ కాపీ తెచ్చుకోవడం జరిగింది. ఇట్టి స్టే ఆర్డర్ కాపీ ని నాచారం ఎస్ ఐ కి చూపించి ఇంటి నిర్మాణం అపి వేయాలని విన్నవించడం జరిగిందని అయినా కుడా వారు వినకుండా పోలీసులను కోర్టు స్టే ఆర్డర్ కాపిని ఇంటి స్థలం లో నటినా బోర్డు ని తీసివేసి బేకతరు చేసి మాకు అడ్డు ఎవరు చెప్పొద్దు అని అడ్డు వస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని విది గుండాలను తీసుకుని వచ్చి బెదిరిస్తున్నారని ఈరోజు కుటుంబ సభ్యులతో కలిసి మీడియతో నాచారం పోలీస్ స్టేషన్ కు మరియు కాప్రా మున్సిపల్ ఆఫీస్ కు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి నాచారం ఎస్ఐ కి మరియు కాప్రా మున్సిపల్ కమిషనర్ కి మాకు జరిగిన అన్యాయాన్ని తక్షణమే వెరిఫికేషన్ చేసి ఇంటి నిర్మాణాన్ని ఆపివేయాలని మాకు న్యాయం జరిగేలా చూసి మా ఇంటి స్థలాన్ని మాకు అప్పగించాలని కోర్టు నుండి తెచ్చిన స్టే ఆర్డర్ కా ఫీని కుటుంబ సభ్యులతో కలిసి కాప్రా మున్సిపల్ కమిషనర్ కి ఇవ్వడం జరిగింది.